VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 231 | విజయవాడ 27—12—1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్ల ద్వారా	పోస్టు ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55 20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అర్థాన్నుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.



తుపాన్ దెబ్బతిన్న రాష్ట్రాలకు ఉదారంగా ప్రణాళికేతరసాయం

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 26

పెను తుపాను, ఉప్పెనలకు గురైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు పార్టీ ఎక్కువగా రాజకీయాలకు అతీతంగా ప్రణాళికేతర ఏ హో యా న్ని అందించాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి డిమాండ్ చేసింది.

ప్రకృతి వైపరీత్యాలవల్ల ఏర్పడిన పరిస్థితిపై ఇక్కడ సమావేశమవుతున్న జాతీయ సమితి ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ దెబ్బతిన్న 'పాంతాలలో వెంటనే, పునరావాస కార్యక్రమాలను చేపట్టేందుకుగాను ఉదారంగా సహాయాన్ని కేంద్రం అందించాలని మనవిచేసింది. ప్రణాళిక వెలుపల గ్రాంటుగా ఆంధ్రప్రదేశ్‌కు రు. 300 కోట్లు, తమిళనాడుకు రు. 200 కోట్లు, కేరళకు రు. 8.6 కోట్లు, పుదుచ్చేరికి రు. 2 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

ఇటీవల సంభవించిన అతిశయ వివర్తన వండి తుపానుకు సంబంధించి అనేక నాయకులు, ప్రభుత్వం కూడా పాక్షిక రాజకీయ ప్రయోజనాలను వాయువేగంతో ముందుకు తీస్తున్నదని జాతీయ సమితి విమర్శించింది.

ఘోర విపత్తు సంభవించిన వెంటనే కార్యాచరణలోకి దిగి సహాయాన్ని అందించడంలో ఔదార్యం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని జాతీయ సమితి విమర్శించింది.

కేంద్రం యిచ్చే సహాయాన్ని ప్రణాళికా వ్యయానికి వెలుపల గ్రాంటు యిచ్చేలా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు డిమాండ్‌ను జాతీయ సమితి బలపరిచింది.

కేంద్ర ప్రణాళికలో భాగంగా అందించిన సహాయం తుపాన్ దెబ్బతిన్న రాష్ట్రాలవాస్తవిక అవసరాలకు ఏ మాత్రం సరిపోనిదిగా వున్నదని జాతీయ సమితి తెలిపింది. పైగా ఈతరహా సహాయంపట్ల ప్రణాళికాధ్యయాన్ని ఈ రాష్ట్రాల అగ్రగణ్యతకోసం వలనివస్తుంది వలె తంగా అలవ్యత్తి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి' అని తీర్మానంలో పేర్కొన్నారు.

అన్నిరకాలపన్నుల, అప్పుల రద్దుకై డిమాండ్

దెబ్బతిన్న ప్రాంతాలలో అన్నిరకాల పన్నులను, ఋణాలను రద్దుచేయాలని, ఆ ప్రాంతానికు స్పెషల్ రెమిషన్ ప్రకటించాలని జాతీయసమితి కోరింది.

ఇళ్ళు కట్టుకునేందుకు, భూమిని తిరిగి సాగుకు లాయక్కగా చేసుకునేందుకు, పాడి పశువులను కొనుగోలు చేసేందుకు గ్రాంట్లు ఋణాలు రూపంలో ఉదారంగా సహాయం అందచేయాలని, జాతీయ సమితి కోరింది. చేనేత కార్మికులకు కూడా తగినంత సహాయం

(మిగతా 4 వ పేజీలో

'అర్జీడియన్ జల'

15 అడుగుల ఎత్తుకు తగ్గిన "జల"

విజయవాడ, డిసెంబరు 26

స్థానిక నీర్జార్ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ భవనాలను నిర్మిస్తున్న ఆవరణలో మొన్న మధ్యాహ్నం చెలరేగిన "జల" దాదాపు నేడుకూడా ప్రజలు ఆసక్తికరంగా చూస్తూ వున్నారు.

మొదటి రోజున 60 అడుగుల ఎత్తువరకు ఎగిసిపడ్డిన జల నిన్నటికి 25 అడుగులకు తగ్గింది.

నేడు రోరింగులు తీసినప్పుడు అడుగున్నర టికి జల 15 అడుగుల ఎత్తువరకు పడగడుతుంది. (పి. పి.)

కాంగ్రెస్‌నుండి శ్రీ దేవరాజ్ అర్స్ సస్పెన్షన్

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్య

న్యూఢిల్లీ, డిసెంబరు 26

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌ను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు పార్టీనుండి సస్పెండ్ చేశారు.

శ్రీ అర్స్‌ను సస్పెండ్ చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. బ్రహ్మానందరెడ్డి రేపు సంతాపసభ నిర్వహించి అరెస్టు చేయాలని అదేశించారు.

ఈ విషయాన్ని ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. పి. రాజు నేడిక్కడ ప్రకటించారు.

క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో కోరుతూ శ్రీ అర్స్‌కు సంతాపసభ నోటీసు జారీచేయడం జరుగుతుందని శ్రీ రాజు అన్నారు.

శ్రీ అర్స్ పార్టీ వ్యతిరేక చర్యలు కొనసాగించి పార్టీకు కట్టుబడి వుండకపోతే కాంగ్రెస్ అధ్యక్షులు తగు చర్యలు తీసుకున్నారని శ్రీ రాజు తెలిపారు.

క్రమశిక్షణా రాహిత్యానికి సంబంధించి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఛానాలున్నట్లయితే పార్టీలో ఏ సభ్యుడికైనా సస్పెండ్ చేసేందుకు అధ్యక్షులకు అధికారం వుందని నిందనడు శ్రీ రాజు ఉటంకించారు.

శ్రీ అర్స్ స్థానంలో మరో నూతన నాయకుడిని ఎన్నుకోవలసిందిగా కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీని కోరబడుతుందా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ తర్వాత పరిణామాలు తర్వాత జరుగుతాయని శ్రీ రాజు అన్నారు.

శ్రీ అర్స్‌పై చర్య తీసుకునే ముందు పార్టీలో నీలివే సమాధానాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి సంప్రదించారని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజు అన్నారు.

పార్టీ తీరిక జరిగే వర్కింగ్ కమిటీ సమావేశంలో రాజకీయాలు అన్న ప్రశ్నకు జవాబిస్తూ "అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో పార్టీ పటిష్టపరచడానికి చేయవలసిన పనులు చేయడం లేదు" అని శ్రీ రాజు అన్నారు.

కాంగ్రెస్ నుండి బహిష్కరించిన శ్రీ అర్స్ పాటించలేదు.

దీనిపై శ్రీ అర్స్ మైసూరులో పార్టీ మెంబర్ షిప్ గడువాలంలో అసంతృప్తి ప్రకటించింది. పార్టీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ శ్రీ రాజు రాసిన లేఖ అందిందని మాత్రమే శ్రీ అర్స్ అన్నారు.

శ్రీమతి గాంధీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ వారు జాతీయ సదస్సుపై ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "దీనిపై వ్యాఖ్యానించేందుకు సిద్ధంగాలేము. పర్యవసానాలను వాటిపిస్తున్నాము' అని శ్రీ రాజు అన్నారు.

ఈ రోజు మధ్యాహ్నం శ్రీ దేవరాజ్ ఇంటిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి. సుబ్రహ్మణ్యం, శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ దరబేసింగ్ సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పరిస్థితిని సమీక్షించడం జరిగిందని చెప్పారు.

చెన్నారెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు, డిసెంబరు 26

న్యూఢిల్లీలో జనవరి 1, 2 తేదీలలో జరుగుతున్న సదస్సు సర్వసమగ్రమైనది నిరూపించేందుకు శ్రీ అర్స్ సస్పెన్షన్ ఒక ఉదాహరణ అని శ్రీ చెన్నారెడ్డి నేడు వ్యాఖ్యానించారు.

"పరిస్థితి సవాళ్లను ఎదుర్కొనేందుకు సదస్సు త్వరితంగా నిర్ణయాలు తీసుకుని, నిర్మాణ స్వరూపాన్ని సంతరించుకోవటం యిప్పుడు చాలా అవసరం" అని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

పార్టీలో చీలిక తీసుకురావాలనే అదిష్ఠాన వర్గ ఉద్దేశానికి శ్రీ అర్స్‌పై చర్య నిదర్శన పనిఅయిన అన్నారు.

ఐక్యతా యత్నాలు కొనసాగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

కాంగ్రెసులో ఐక్యతా సాధనకు తమ ప్రయత్నాలు నిర్దిష్ట రూపం తీసుకోనప్పటికి ఐక్యతకై కృషిని కొనసాగిస్తామని మధ్యవర్తులలో ఒకరైన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేటి రాత్రి అన్నారు.

చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయటంలో నష్టమే మీ లేదు. ప్రతిరోజూ కొన్నివందల్లో పరిస్థితులు ఏర్పడతాయి. అయినా ప్రయత్నాలు కొనసాగించాలి" అని అన్నారు.

తుపానుబీభత్సంలో సర్వస్వం కోల్పోయిన రైతాంగానికి తక్షణ సహాయానికై విజ్ఞప్తి

శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 26

తుపాను, ఉప్పెన బీభత్సంలో పదునగా మూడవవారి తీవ్ర నష్టానికి గురై ఆర్థికంగా కుప్పకూలిపోయి, అందుబాటిస్తున్న రైతాంగాన్ని ఆదుకోడానికి సత్వరకర్యలు తీసుకోవలసిందిగా శాసనమండలిలో నేడు కమ్యూనిస్టునాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు అనేక విధాల వెసులుబాటు చిక్కుతుందని ఆయన తెలిపారు.

కృష్ణా, పశ్చిమ గోదావరి, విశాఖపట్నాలలో అనేక జిల్లాలకు ఇప్పటికీ రెమిషన్ ప్రకటించక పోవడం రైతాంగాన్ని దారుణాలు చెయ్యడమే నని అన్నారు. అత్యంత ఆవేదన పూర్వకంగా ఉద్విగ్న కంఠంతో శ్రీ వై. వి. కృష్ణారావు గంటకు పైగా ప్రసంగించారు. ఉప్పెనకుగురైన గ్రామాలు అనేకం జాబితాలో చేరలేదని, అనేక గ్రామాలకోసం వివరాలను ఉదహరిస్తూ ఆయన ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

నాగాయలంక ప్రజలు మూలనీళ్ళ, పర్రచివర, తంగిడదీవి వంటిచోట్ల వుండడంతో సర్వస్వం కోల్పోయి వారు రోదిస్తూంటే, వారిని ఉప్పెనవల్ల నష్టపోయిన వారి జాబితాలో ఎందుకు చేర్చలేదో, అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు.

ఇన్ని పోయిన వారు అనేక మందిని జాబితాలో చేర్చలేదు. నష్టపోయిన కుటుంబాలకు ఎందరికో కార్డులు యివ్వలేదు. అలాగే, లక్ష అరవై వేల ఎకరాలలో మాములు ఉప్పెనవల్ల దెబ్బతినే ప్రభుత్వం కేవలం 50 వేలఎకరాలే నని చెబుతోంది. చనిపోయిన వారి సంఖ్య చాలా హెచ్చుగా వుంటగా, అతి తక్కువ చూపుతున్నారు. కారాలని నష్టాలనుతక్కువ అంచనా వెయ్యడం ద్వారా ఏ హా యం అందించకుండా తప్పించుకోవాలని ప్రభుత్వం చూస్తోందా? అని శ్రీ కృష్ణారావు సూటిగా ప్రశ్నించారు.

దివి తాలూకాలో 60 వేలు, నందిగామ తాలూకాలో 50 వేలు, తెనాలిలో 15 వేలు, పశ్చిమగోదావరిజిల్లాలో పరో 15 వేల ఎకరాలు ఉప్పెన ముంపువల్ల చాలా దారుణమని అయన తెలియజేశారు. ఈ నెల్లూరులో

(మిగతా 5 వ పేజీలో

పాలకాయతిప్పలో ఉప్పెన స్మృతి చిహ్నం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 26

దివి తాలూకాలోని పాలకాయతిప్ప గ్రామములో ఉప్పెన ఉధృతంగా వచ్చిందని, అక్కడే తుపాను, ఉప్పెనల్లో మరణించినవారికి స్మృతి చిహ్నంగా ఒక కట్టడాన్ని నిర్మించనున్నట్లు పునరావాస, విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

టాటా సంస్థ ఇంజనీర్లు ఈ ప్రాంతం సర్వే చేస్తున్నారని ఈ విషయంపై వారు కూడా తమ అంగీకారాన్ని తెలియజేశారని, ఏ విధంగా నిర్మించాలన్నది వారుకూడా ఆలోచిస్తున్నారని శ్రీ కృష్ణారావు తెలియచేశారు.

ఏడువేల మందికిపైగా ఒక్క దివితాలూకాలోనే మృతిచెందిన దృష్ట్యాను, వారాలు తివ్వలో ఉప్పెన మరింతఉధృతంగా సుమారు 20 అడుగుల ఎత్తున వచ్చినందున ఆ గ్రామంలో నిర్మించాలని అనుకుంటున్నదని శ్రీమతి ఈశ్వరీబాయి (లా. పి. ఐ.) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

కొత్త పాఠశాలలు

ప్రాథమిక పాఠశాలలు లేని ప్రాంతాలలో కొత్త పాఠశాలలను తక్షణం నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తున్నదని, కొత్తగా 610 సెకండరీ గ్రేడ్ పాఠశాలలను విడుదలచేయాలని ఆదేశాలిచ్చామని విద్యామంత్రి చెప్పారు.

రాజీనామా నిర్ణయంపై శ్రీ మండలి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 26

"ఆ ప్రాంతంలో జరిగిన జననష్టం, ఆస్తి నష్టం దృష్ట్యా సర్వనాశనమైన పట్టణాలలో నేను రాజీనామా చేశాను తప్ప, ప్రభుత్వపై వత్యాలవల్ల కాదు" అని విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు శాసన సభలో ప్రకటించారు.

తర్వాత తన సహచరుల కోర్కెమేరకు పదవిలో ఉండి ప్రజల సేవ చేయాలని నిర్ణయించుకున్నానని అయన తెలియజేశారు.

ఢిల్లీ సదస్సులో కాంగ్రెస్ కార్యాచరణ కార్యక్రమం రూపకల్పన:

శ్రీమతి గాంధీ వర్గం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 26

జనవరి ఒకటి, రెండు తేదీలలో శ్రీమతి ఇందిరాగాంధీ వర్గం ఇక్కడ ఏర్పాటు చేయనున్న "కాంగ్రెస్ జాతీయ సదస్సు" పార్టీకి కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందిస్తుందని సదస్సు నిర్వహణకు నేడిక్కడ ప్రకటించారు.

రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సు పార్టీలో, దేశంలో ఏర్పడిన ప్రస్తుత రాజకీయ పరిస్థితిని, కాంగ్రెస్‌పార్టీ నిర్మాణ వ్యవహారాలను చర్చిస్తుందని వారు తెలిపారు.

ఈ సదస్సు రూపొందించే కార్యాచరణ కార్యక్రమం క్రియాశీలంగా, సమర్థవంతంగా వుంటుందని, జనతా పార్టీప్రభుత్వం చేసిన చెడుపనులను చేయని, మంచి పనులవల్ల ఏర్పడిన సవాళ్ళను ఎదుర్కొనేందుకు వీలుగా కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించటం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యవర్గం నుండి క్రింది స్థాయి వరకు గల పార్టీలోని అన్ని వర్గాలు సమర్పించబడుతుంది. ఈ సంతర్ చర్యలను కాంగ్రెసు వాదులు ప్రజలు పూర్తిగా పాల్గొనే విధంగా రూపొందించబడతాయని తెలిపారు.

సదస్సుకు హాజరు కావలసిందిగా ఎ. ఐ. సి. సి. సభ్యులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను, సభ్యులను, కాంగ్రెస్ ముఖ్యమంత్రులను, మాజీ మంత్రులను. కాంగ్రెస్ మాజీ పార్లమెంటు సభ్యులలో ప్రస్తుత పార్లమెంటు సభ్యులను' రాష్ట్ర లెజిస్లేచర్లను. కాంగ్రెసు నాయకులను ప్రాతినిధ్యంవహించే యితరులను ఆహ్వానించారు.

అయితే ఈ సదస్సు సోలీ ఎ.ఐ.సి.సి. సమావేశం అని విస్తృతంగా వ్యాపించిన అభిప్రాయం సరికాదని వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నిబంధనావళికి అనుగుణంగానే ఈ సదస్సు ఏర్పాటు చేయబడుతున్నదని వారు తెలిపారు.

గతంలో దోషరహిత బేరం నెహ్రూపార్టీలు పంటి చిన్న చిన్న గ్రూపులు ఏర్పాటు చేసిన సదస్సులు తరువాత ఈ సదస్సు అని తెలిపారు. పై సదస్సులలో కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, యితర నాయకులు ప్రసంగించిన విషయాన్ని వారు ప్రస్తావించారు.

సదస్సులో శ్రీమతిగాంధీ ప్రసంగిస్తారని అధ్యక్ష పత్రాలలో తెలియజేశారు. శ్రీమతి గాంధీ సదస్సుకు అధ్యక్షత వహిస్తారని అన్నారు.

మార్పుకు కారణం?

సదస్సుకు శ్రీ కడుదాపతి త్రిపాఠి అధ్యక్షత వహిస్తారని లోగడ ప్రకటించి ఇంతలోనే ఎందుకు మార్పుచేశారని ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి వారు తిరస్కరించారు.

"కాంగ్రెసు వారికి జనతా ద్వారాలు తెరిచే వుంటాయి"

చంద్రశేఖర్, మధులిమాయేల వెల్లడి

గౌహతి, డిసెంబరు 26

పార్టీని పటిష్టం చేసుకోనేందుకుగాను కాంగ్రెసువారు, ఇతర పార్టీలనుంచి మంచి వ్యక్తులను చేర్చుకునేందుకు జనతాపార్టీ వ్యతిరేకించడంలేదని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నిన్న యిక్కడ అన్నారు.

అస్సాం జనతాపార్టీ రాకీయ మహాసభలో ప్రసంగిస్తూ, క్రమశిక్షణను పాటించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. పంచ్ దిష్టంగా లేకపోతే వార్డు సమర్థవంతంగా పనిచేయలేదు అని అన్నారు.

పార్టీ సభ్యులలో ఏవైనా అభిప్రాయాలు సంఘర్షణ రీత్యా హాని కలిగిస్తాయని, వీటిని త్వరలో పరిష్కరిస్తామని చెబుతూ, కొంతమంది పార్టీ సభ్యులు అసంతృప్తి గురయినట్లు సహించలేమని శ్రీ చంద్రశేఖర్ హెచ్చరించారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ యస్. పి. సిన్హా తన సహచరులతోపాటు జనతాపార్టీలో చేరడానికి సుముఖత తెలిపినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను అయన నిరాకరించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే ప్రసంగిస్తూ, కాంగ్రెసు వారిని చేర్చుకొనేందుకు తలుపులు తెరిచి వుంచాలని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని చర్య ఆశ్చర్యకరమైంది కాదు

కర్ణాటకముఖ్యమంత్రి శ్రీదేవరాజ్ అర్స్‌వ్యాఖ్య

బెంగుళూరు, డిసెంబరు 26

కాంగ్రెసు పార్టీనుండి తనను సస్పెండ్ చేయడం తనకేమాత్రం ఆశ్చర్యం కలిగించ లేదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడిక్కడ అన్నారు.

"నన్నుగూడ యింతా ముందు జరిగిన్నా ఆశ్చర్యమే కాదని కాదు' అని అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ అర్స్ చెప్పారు.

అధ్యక్షుని శ్రీ (బ్రహ్మానందరెడ్డి) ప్రధాన కార్యదర్శి (వి. పి. రాజు) మన స్నేహితులు, పైలట్ నాకు బాగా తెలుసు' అని పేర్కొన్నారు.

కొంతమంది నాయకులు బహిరంగ కోరికను ప్రచురిస్తున్న తరుణంలో తనను సస్పెండ్

(మిగతా 4 వ పేజీలో)

సాదత్ - బెగిన్ చర్చలు విఫలం

ఇస్లామాబాద్ (రాయిటర్) డిసెంబరు 26

పశ్చిమాసియా సమస్యపై ఒప్పందానికి రావడానికి ఈజిప్టు-ఇజ్రాయిల్ చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి.

ఇజ్రాయిల్ ప్రధాని మెనాహెమ్ బెగిన్ తన ఆరుగురు సభ్యుల బృందంతో సాదత్ సంయుక్త సమావేశంలో సూడాన్‌లోని వారి సమస్యపై అంగీకారానికి రావడంలో విఫలం అయ్యారని తెలియ వచ్చింది. ఈ సమస్యపై రాజీకి ఒప్పించ వలసి వుంటుందని అయన నన్నారు.

పశ్చిమ పశ్చిమం సమావేశంలో బెగిన్ కూడా పాల్గొన్నారు. ఈ సమస్యపై చేసిన విశ్లేషణం. కచ్చితమే అంగీకరించారు. ధైర్యవన్నాహక సమావేశం రాజకీయ కమిటీలో యానమస్యను చర్చించడానికి అంగీకరించారు' అని సాదత్ తెలియజేశారు.

1967 యుద్ధం సంభవించిన ఇజ్రాయిల్ ఆక్రమించిన అరబ్ ప్రాంతాలనుండి ఉపసంహరించడానికి సమస్యపై తన చర్చల్లో పురోగతి సాధించబడినట్లు సాదత్ చెప్పారు.

అయితే మొత్తం సమస్యలు అత్యంత కీలకమైన పాలస్తీనా సమస్యపై విభేదాలు వున్నాయని అన్నారు.

పాలస్తీనా, గాజా ప్రాంతంలో స్వయం పాలనకోసం పాలస్తీనా కొన్ని ఏర్పాటు చేయాలన్నది తమ విధి ఇజ్రాయిల్ అని అన్నారు.

అయితే జుడా, సోమారియా గాజాలలో వున్న పాలస్తీనా జాతికి పరిమిత స్వయం పరిపాలన యిస్తామని ఇజ్రాయిల్ చెబుతున్నదని అన్నారు.

పార్టీలమధ్య విభేదాల తొలగింపుకు కృషి : బొంబాయిలో రాష్ట్రపతి ప్రసంగం

బొంబాయి, డిసెంబరు 26

పార్టీల మధ్య విభేదాలను తొలగించి, సామరస్యం ఏర్పాటు యిస్తూగానిరి ఎలా మంచి లక్ష్యం, ప్రజలను సేవ చెయ్యలనేదేగా ప్రజలు తమకు పూర్తి మెజారిటీ యిచ్చారని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

నేటి సామాజిక అవసరం యిదేనని ఏర్పాటు చేయడమే గొప్ప విజ్ఞానానికి అయిన సమాధానం మెయిన్, మెయిన్ అనే సమస్యలను మరిచిపోవాలని, ప్రతి పక్షాలు, ప్రతి పక్షపార్టీ సహకారం అవసరమని, ఎన్నికలు అయిపోతే అది పరిష్కారం అవుతాయని అయన చెప్పారు.

"రాజకీయం నేను ఏది, మన సంపర్కాల ప్రకారం వున్నటువంటిది కాదని, అన్నట్లు ఒకే పార్టీ కాంగ్రెసు మాత్రమే వుంటేనే, అటు కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో వుంటేనే అన్నారు. నేను ఆ పరిస్థితి లేదు. మనకు ఇన్ని సంపర్కాలుగా నేనానికి నేవచేసిన అధ్యక్షులు, ప్రజలు సాధనాలు కావాలి" అని చెప్పారు.

ఇప్పుడు పంజాబులో అకాలీలు, ఒడిషాలో బిజూ పట్నాయక్, తమిళనాడులో ఎం. జి. ఆర్. డి. ఎం. కె. గోవాలో గోవాంతకపార్టీ అధికారంలో వున్నాయి. అన్నిపార్టీల మధ్య మధ్యలో అభిప్రాయాలు అవసరం అవుతాయి. ఒకే పరిస్థితులలో అభిప్రాయాలు మారుతాయి. కేంద్రానికి ప్రయోజనం చేస్తుంటాయి" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

సహాయ కార్యక్రమాలపై అధికార-ప్రతిపక్షసభ్యుల పరస్పర ఆరోపణలు

తుపాను నష్టాలపై శాసనసభలో చర్చ ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 26

తుపాన్, ఉప్పెనలపై ముఖ్యమంత్రి ప్రకటించిన ఎత్రంపై నేటి శాసనసభలో ప్రారంభమైన చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు.

చర్చకు ముందు పునరావాస శాఖ నిర్వహిస్తున్న శ్రీ యం. వి. కృష్ణారావు ఒక ప్రకటన చేస్తూ తుపాన్ సమయంలో ప్రతిపక్ష నాయకులు పరిపక్వతతో వ్యవహరించారని ప్రశంసించారు.

అత్యవసరంగా సహాయ కార్యక్రమాలు ప్రారంభించారన్నవిషయాన్ని ఆయన వివరిస్తూ నిలిచిపోయిన విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించడం జరిగిందని ఈ విషయాన్ని తెలుపుతూ తుపాన్ సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చురుగ్గా పనిచేసిందని ప్రశంసించారు.

ఇటీవల రాష్ట్రంలో తుపాన్ హెచ్చరిక అనేక జిల్లాలకు అందించడం జరిగిందని, ఆ సమయంలో ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవడానికి 18 గంటలు పట్టిందని వెంటనే ముఖ్యమంత్రికి తెలియజేశామని అయన పేర్కొన్నారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇం) పి. పి. సి వారికి అంతకన్నా ముందే ఎలా తెలిసిందని ప్రశ్నించారు.

మంత్రి : అది నాకు తెలియదు.

తుపాన్ హెచ్చరికలు అధికారంగా ప్రకటించిన వారాలకు తరలించప్రారంభించారని కొన్ని పోర్టు ప్రజలు సహకరించ లేదని అయన తెలియచేశారు.

సహాయ కార్యక్రమాలలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార, పరిశ్రమ సంస్థలు ముందు వచ్చాయని, అర్హులకు మామూలు పరిస్థితులు యిస్తుతప్పనే పున దుర్వినియోగం జరుగుతున్నాయని శ్రీ పి. వి. కె. రావు తెలియచేశారు.

ప్రతిపక్షనాయకులు శ్రీ అయ్యపురెడ్డి పద్మనాభం ప్రారంభిస్తూ ముందు దాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పొరపాటు పడిందని పేర్కొన్నారు.

"ఇలు రాష్ట్రంలో తుపాన్ హెచ్చరిక

(మిగతా 5 వ పేజీలో)

ముఖ్యమంత్రి సహాయనిధి

ఈ వాగ్ధాన ఏ ఒక్కరివో కాదు.
మ న దం ద రి ది.
ఉదారంగా విరాళాలు పంపండి

గమనిక

సతీ సావిత్రి

అనివార్య కారణములవలన పై చిత్రం ఈ నెల 28 వ తేదీ విడుదల లేదు.
ప్రేక్షకులు గమనించ ప్రార్థన.

ఇట్లు,
లలిత శివజ్యోతి సినీ స్టూడియోస్
మద్రాసు.

విశాలాంధ్ర

1977 డిసెంబరు 27 మంగళవారం

ధరల స్థిరీకరణ విధానాల నిర్ణయ బాధ్యత కేంద్రానిదే!

ధరలను స్థిరీకరించడం తమ ప్రధాన కర్తవ్యాలలో ఒకటిగా ఎన్నికల ముందు ప్రకటించిన జనతా ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ వాగ్దానాన్ని అమలుజరపడంలో విఫలమైంది. జనతా ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయినప్పటికీ ధరలు తగ్గలేదు సరికదా నిత్యం పెరుగుతున్నాయి.

ధరలను అదుపుచేయడానికి ఖచ్చితమైన విధానాలు అవలంబించవలసిన తన బాధ్యతను విస్మరించి, ఈ బాధ్యతను యిప్పుడు రాష్ట్రాలమీదకు నెట్టి తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోడానికి జనతా ప్రభుత్వం యత్నిస్తున్నది.

ఇటీవల జరిగిన గవర్నర్ల సమావేశంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ ధరలను అదుపుచేయడం కేంద్రంయొక్క బాధ్యత మాత్రమే కాదని, ఈ బాధ్యతను రాష్ట్రాలు మరింతగా స్వీకరించడానికి ముందుకు రావాలని అన్నారు.

ధరలను అదుపు చేయడానికి నిర్దిష్ట విధానాలను కేంద్రం రూపొందించితే వాటిని జయప్రదంగా అమలు జరుపడంలో రాష్ట్రాలు తమ బాధ్యతలను తూ.చ. తప్పక నిర్వహించవలసిందే. కాని విధానాలను నిర్ణయించవలసింది ఎవరు? కేంద్ర ప్రభుత్వమా? రాష్ట్ర ప్రభుత్వాలా?

జనతా ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఆహార మండలాలను రద్దుచేసి ఆహార ధాన్యాల "స్వేచ్ఛా విపణికి" పూర్తి కవాటాలు తెరిచింది.

ఇందువలన ఆహారధాన్యాల మార్కెట్‌పై ప్రైవేటు వర్తకుల దళారీల ఆధిపత్యం పెరిగింది. పంటల రోజుల్లో ధరలను పడగొట్టి సరుకంతా చేజిక్కిన తరువాత ధరలను పెంచివేసే "స్వేచ్ఛామార్కెట్" విధానం వల్ల ధరలు మరింత పెరుగుతున్నాయే కాని తగ్గడంలేదని గత తొమ్మిది నెలల అనుభవము నిరూపిస్తున్నది.

దేశంలో ఎన్నడూ లేనంత ఆహారధాన్యాలు గోడౌన్లలో నిల్వ ఉండగా, ఉత్పత్తి పెరిగినా ఆహారధాన్యాల ధరలు తగ్గకపోవడానికి కారణం ఏమిటి? జనతా ప్రభుత్వం అవలంబించిన "స్వేచ్ఛా విపణి" విధానం తప్ప మరేమీకాదు. ఈ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఎలా తప్పించుకోగలదు?

అదేవిధంగా పప్పులు, నూనెలు ఇతర నిత్యజీవితావసరాల టోకు వ్యాపారం కూడా ప్రైవేటురంగం ఆధీనంలోనే ఉంచి, ధరలు తగ్గించాలనీ, పెంచవద్దని ధర్మపన్నాలు చెబితే అధిక లాభార్జనపరులు ధరలు తగ్గిస్తారా? వంటనూనెల దిగుమతికి యిచ్చిన వందలాది లైసెన్సులను బడా వాణిజ్యవేత్తలు వినియోగించుకుండా తొక్కిపట్టి, దేశంలో కృత్రిమ కొరతలు కల్పించి ధరలు పెంచివేస్తూంటే జనతా ప్రభుత్వం ఏమి చేసింది? వారిని కఠినంగా శిక్షించిందా? ఈ బాధ్యత కేంద్రానిదా? రాష్ట్ర ప్రభుత్వాలదా?

అలాగే పప్పులు, ఇతర నిత్యజీవితావసరాల నిల్వల పరిమితుల ఉత్తర్వులను దెబ్బకొట్టడానికి టోకువర్తకులు సరకులనే అసలు దిగుమతి చేసుకోకుండా మార్కెట్‌లో సరకులేకుండా చేసి వినిమయదార్లను అవస్థలపాల్జేస్తే జనతా ప్రభుత్వం ఏమిచేసింది? ఈ కుట్రను ఓడించడానికి తీసుకున్న ఖచ్చితమైన చర్యలేమిటి? ఈ చర్యలు ఎవరు తీసుకోవాలి? ఈ విధానాలను నిర్ణయించే కేంద్ర ప్రభుత్వం కాదా?

అలాగే "కంట్రోల్లు వస్త్రాల వధకాన్ని" దెబ్బకొట్టడానికి మిల్లు యజమానులు అనేక మాయోపాయాలు అవలంబించి, ఉత్పత్తి చేయకుండా ఎగకొడుతూంటే జనతాప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు?

ఈ అన్ని సందర్భాల్లోను స్వార్థపరవర్గాలను, వారి అధిక లాభార్జనను జనతాప్రభుత్వాధినేతలు అరికట్టలేకపోయారు.

"ఉత్పత్తి పెంచండి - ధరలు తగ్గుతాయి. ధరలు ఏదో ఒక మంత్రద్వారా తగ్గించలేం" అనే ధర్మోపన్యాసాలు ప్రజలకుచెప్పి అధిక లాభాలు పెట్టుబడిదారీ, వాణిజ్యవర్గాలకు జనతా ప్రభుత్వాధినేతలు కట్టబెడుతున్నారు; పైపెచ్చు ధరల స్థిరీకరణ విధానాల నిర్ణయ బాధ్యత తమదై ఉండగా అట్టి బాధ్యతను తాము నిర్వర్తించడం పోయి ఈ విషయంలో రాష్ట్రాలదే ఎక్కువ బాధ్యత అన్నట్టు నేడు ఉపన్యాసాలు చెబుతున్నారు.

ఆహారధాన్యాలు, ఇతర నిత్యజీవితావసరాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని వాటి పంపిణీ బాధ్యతను ప్రభుత్వమే వహించటం ధరల స్థిరీకరణకు ఒక ముఖ్యమైన, కీలకమైన చర్య. ఈ చర్య తీసుకోవలసింది కేంద్రప్రభుత్వం. ఇటువంటి కీలకమైన విధాన నిర్ణయం బాధ్యత కేంద్రానిదై ఉండగా, అట్టి నిర్ణయం తీసుకోకుండా ధరలఅదుపు బాధ్యతలను రాష్ట్రప్రభుత్వాలు స్వీకరించాలనడం హాస్యాస్పదం, బాధ్యతా రాహిత్యం తప్ప వేరుకాదు.

అత్యవసర సరకుల చట్టాన్ని అమలు జరపడంలోను, బ్లాక్ మార్కెట్‌ను, అక్రమ నిల్వలను, దొంగ రవాణాను అరికట్టడంలోను, చట్టరీత్యా యితర చర్యలను అమలుజరపడంలోను రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను ఖచ్చితంగా నిర్వహించాలి. ఆ విధంగా నిర్వహించడంలో నేడు అనేక లోపాలు జరుగుతున్నాయి. అవి దిద్దుకోవాలి.

కాని జాతీయ విధానాలను రూపొందించవలసింది, నిర్ణయించవలసింది కేంద్ర ప్రభుత్వమే కాని రాష్ట్ర ప్రభుత్వాలు కావు.

లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం ధరల స్థిరీకరణలో ఎక్కడ, ఎందుకు విఫలమైనదో నేడు జనతా ప్రభుత్వం కూడా అక్కడే అందుకే విఫలమౌతోంది. అది పంపిణీ వ్యవస్థను ప్రైవేటు రంగానికి అప్పగించి అటు ఉత్పత్తిదారుని, ఇటు వినిమయదారుని "స్వేచ్ఛా మార్కెట్" విధానానికి బలిచేయడమే!

ఈ మౌలికమైన విధాన నిర్ణయ విషయంలో జనతా ప్రభుత్వం పెట్టుబడిదారీ, వాణిజ్య వర్గాలకు అనుకూలంగా, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తోంది. అందుకే ధరల స్థిరీకరణలో విఫలమౌతూంది. ఎన్ని కుంటిసాకులు చెప్పినా, తన బాధ్యతను యితరులపైకి ఎంత నెట్టజూచినా ధరలను అదుపు చేయలేని తమ వైఫల్యాన్ని జనతా ప్రభుత్వాధినేతలు కప్పిపుచ్చుకోలేరు.

కడప - ప్రొద్దుటూరు ప్రాంతం కేంద్రంగా రాయలసీమ అభివృద్ధి

ప్రొఫెసర్ మంజూర్ ఆలం

కడప-ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతాన్ని ఒక కేంద్రంగా రూపొందించవచ్చు.

కడప, ప్రొద్దుటూరు మధ్య దూరం 40 కి. మీ. మాత్రమే. రెండు పట్టణాల మధ్య రాష్ట్ర రహదారి ఉండనే వుంది. ఈ ప్రాంతంలోని ఏ ప్రధాన పట్టణమైనా యీ కేంద్రానికి 150 కి. మీ.ల మించి దూరం లేదు. ప్రతిపట్టణానికి కడపకు మధ్య నేరుగా రైలు లేక రహదారి సౌకర్యాలున్నాయి. ఈ ప్రాంతంలో కేంద్ర పట్టణంగా ఉండవలసి కాక, ప్రధాన రేవుపట్టణాలైన బొంబాయి, మద్రాసు నగరాలలో బ్రాడ్‌గేజ్ రైలు సంబంధాలున్నాయి. మద్రాసు, బెంగుళూరు, హైద్రాబాదు పట్టణాల ప్రభావ పరిధిలోని ప్రాంతాలకు సరిహద్దునే కడప-ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతం వుంది.

ఈ కేంద్ర పట్టణ ప్రాంతానికి మరికొన్ని జనాభా లక్ష పై చిలుకు వుంది. గడ సంవత్సరాల్లో రాష్ట్రం, దేశం సగటు అభివృద్ధి రేటుకన్నా వేగంగా ఈ పట్టణాల అభివృద్ధి రేటు ఎక్కువగావుంది. ఈ కర్నూలు, నెల్లూరు పట్టణాల్లోలా కాకుండా, వ్యాపార వాణిజ్యాలు, పరిశ్రమలుప్రధానవ్యాపకాలుగా ఆర్థిక కార్యకలాపాలూ విస్తృతి చెందుతున్నాయి. పట్టణాలుప్రొద్దుటూరు వ్యాపార వాణిజ్యాలకు ముఖ్యకేంద్రం. ఈ పట్టణాల చుట్టూఅడవులు, ఖనిజ సంపద కావల్సినంత వున్నాయి. ఎర్ర చందనం, అస్బెస్టాస్ ముగ్గురాయి ఇది ప్రసిద్ధి, వీటి ఆధారంగా వార్నిష్ రంగులు, పరిశ్రమలు, రసాయన పరిశ్రమలు స్థాపించవచ్చు. స్థానిక వనరులు ఇతర రాయలసీమ జిల్లాల వనరుల ఆధారంగా జరిగే ఈ అభివృద్ధి ఆర్థిక సౌష్టవానికి దారి తీస్తుంది. కడప-ప్రొద్దుటూరు కేంద్రంఅనతి కాలంలోనే 5 నుంచి 8 లక్షలు జనాభా గల ప్రాంతంగా పరిణమించే అవకాశాలున్నాయి. అంత పెద్ద కేంద్రంగా పెరిగినప్పుడు ప్రాంతం అర్థవంతం కావడానికి దయపడుతుంది, స్వావలంబనను సాధించుటానికి అవకాశ మేర్పడి, రాష్ట్ర రాజధాని హైదరాబాదుతో సంబంధాలు సమతుల్యతలో గట్టుగుంటుంది.

ఒక ప్రక్క కడప-ప్రొద్దుటూరు మధ్య రైలు సౌకర్యం, రెండో ప్రక్క హైద్రాబాదు మండే ఓడరేవుకు మీదుగా ఈ ప్రాంతానికి అన్ని కాలాల్లోనూ ప్రయాణానికి వీలయ్యే రాష్ట్రీయ రహదారిని నిర్మిస్తే అది ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి సోపానమవుతుంది. ఈ అభివృద్ధిలో జిల్లా కేంద్రాలుగా నెల్లూరు, అనంతపురం, కర్నూలు, చిత్తూరు పట్టణాలు. అదేని పట్టణాం మరాపాలు పంచుకొంటాయి.

దీనికి ప్రత్యామ్నాయ పథకం ప్రస్తుత జిల్లా కేంద్రాలను అభివృద్ధి. కడప-ప్రొద్దుటూరు పట్టణ కేంద్రాలను విడి విడిగా అభివృద్ధిచేయటం. దీనివల్ల ఈ ప్రాంతంలో పెద్ద పట్టణమంటూ ఏదీ అభివృద్ధి కాదు. ఈ ప్రాంతానికి రాష్ట్ర రాజధానితో సంబంధం ఏర్పడదు సమగ్ర సమన్వయం వైపు ఈ ప్రాంతం పయనించజాలదు.

(డి. ఎస్. ఎస్.)

నేషనల్ హెరాల్డ్ మహాసివేత దురదృష్టకరం

డాక్టర్ కరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 25

నెహ్రూ కుటుంబ మార్గదర్శకత్వంక్రింద, సుప్రసిద్ధ జర్నలిస్టు శ్రీ యం. చలపతిరావు సంపాదకత్వాన వెలువడుతున్న నేషనల్ హెరాల్డ్ పత్రికను మూసి వెయ్యడం దురదృష్టకరమని డాక్టర్ కరణ్‌సింగ్, ఎం. పి. నేడు అన్నారు.

ఆ పత్రిక ఢిల్లీ సంచిక ఉద్యోగుల సమావేశంలో అయనప్రసంగించారు. పత్రికఆవరణలో కార్మికులు నేటికి 8 రోజులుగా బైఠాయింపు పమ్మె కొనసాగిస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ వంటి పత్రిక, నెహ్రూను అప్రతిష్టపాలుచేసి, ఆయన లక్ష్యాలను, ఆయన నెలకొల్పిన సంస్థలను కూల్చివేసేందుకై ఒక పద్ధతి ప్రకారం కావాలని కొన సాగిస్తూ దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టవలసిన అవసరం కలదని అయన చెప్పారు.

పత్రికా నిర్వహణకు ఏరూపంలో సహాయం కావలసివచ్చినా, తాను సహాయం చేస్తానని కరణ్‌సింగ్ హామీ యిచ్చారు.

తమిళనాడుకు రు. 100 కొట్లు గ్రాంటుకై విజ్ఞప్తి

ఎ. ఐ. ఎ. డి. యం. కె. కార్యవర్గం చే

మద్రాసు, డిసెంబరు 25

తమిళనాడులో యిటీవల సంభవించిన తుపాను, వరదలలో కలిగిన నష్టాలను పాక్షికంగా నైనా పూడ్చుకోడానికి వీలుగా రు. 100 కోట్ల గ్రాంటు యివ్వవలసిందిగా కేంద్రానికి ఎ. ఐ. ఎ. డి. యం. కె. కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో రు. 200 కోట్లకు పైగా నష్టం సంభవించింది. ఇట్టి పరిస్థితిలో కేంద్రం రు. 33.5 కోట్లు మాత్రమే, అదికూడా ప్రణాళికా సహాయం క్రింద యిస్తానని చేసిన ప్రకటనపట్ల కార్యవర్గం నిరసనతెలిపింది.

ఈ సమస్యను జాతీయ సమస్యగా పరిగణించి, ఆ ప్రాతిపదికపై సహాయం అందచెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

కుటుంబ సంక్షేమ కార్యక్రమం అమలుపై శ్రీ వాంఖడే విజ్ఞప్తి

నాగపూర్, డిసెంబరు 26

ఇటీవల మాసాల్లో కుటుంబ సంక్షేమ కార్యక్రమం "తీవ్రంగాదెబ్బతిని పోయిం"దని ఇండియన్ జాయినిస్ వంటి సంస్థలు జనాభా అదుపు కార్యక్రమాన్ని స్వీకరించాలని మహారాష్ట్ర పారిశ్రామిక మంత్రి శ్రీ యస్. కె. వాంఖడే సూచించారు

ఇండియన్ జాయినిస్ 22 వ జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ వాంఖేడే ప్రసంగించారు.

అత్యవసర పరిస్థితిలో అత్యాచారాలు జరిగిన దృష్ట్యా, కుటుంబ సంక్షేమాన్ని విడిచిపెడితే, భారతదేశం భరించ జాలదని, ఒక బుద్ధిమాలిన పని మరొక బుద్ధిమాలిన పనికి దారితీయ్యరాదని అయన చెప్పారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన మూడవ రోజునే కాను దానిని వ్యతిరేకించినట్లు అయన చెప్పారు. "నేనే మంత్రిని అయి వుండీ, నన్ను బర్తరపుచేసి, జైల్లో వేసి వుంచేవారు.

శాసనసభ స్పీకరు నైనందున, వారు నన్ను ముట్టుకోలేక పోయారు" అని అన్నారు.

ఇండియన్ జాయినిస్ అధ్యక్షుడు శ్రీ తుషార్ మెహతా ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. సిండికేట్ ద్యాంయి టైర్‌మన్ శ్రీ కె.కె. పాయ్ ముఖ్య అతిథిగా వచ్చారు. మూడు రోజులపాటు జరిగే సదస్సులు దేశం అంతటి నుండి 2500 మంది ప్రతినిధులు హాజరవుతారు.

ప్రభుత్వేతర కాలేజీల సిబ్బందికి జీతాలు

కలకత్తా, డిసెంబర్ 25

ప్రభుత్వేతర కాలేజీలలోనూ, నాన్‌టీచింగ్ సిబ్బందికి వేతనాలను క్రమబద్ధంగా చెల్లించే బాధ్యతను ఎత్తివేయ బెంగాల్ ప్రభుత్వం స్వీకరించింది.

ఈ నిర్ణయాన్ని వచ్చే విద్యాసంవత్సరం నుండి అమలు పరుస్తారు. ఇందుకు అదనంగా రు. 4 కోట్లు వ్యయమవుతుంది.

రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని యూ. జి. సి. అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ సరీన్ చంద్రా బెంగాల్ విద్యాపంత్రి ప్రొఫెసర్ శంభూ ఘోష్ తెలిపారు.

సదస్సు నిర్వాహకులపై క్రమశిక్షణా చర్యలు

ఐదుగురు కాంగ్రెస్ యం. పి. ల విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 26

ఢిల్లీలో జనవరి ఒకటి, రెండు తేదీలలో జరుగుతున్న కాంగ్రెసు వాదులపై గట్టి తర్యలు తీసుకోవాలని పార్టీ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఐదుగురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్న విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులు శ్రీ ముల్కా గోవిందరెడ్డి, కార్యదర్శి శ్రీ తులసీదాసు దాసప్ప, మాజీమంత్రి శ్రీ మహమ్మద్ షఫీకురేషీ, యస్. వి. పాటిల్, శ్రీ టి. వి. చంద్రశేఖరప్పలు ఒక ప్రకటనచేస్తూ సకాలంలో దర్యతీసుకోనట్లయితే పెద్ద ప్రమాదం సంభవిస్తుందని, అందువల్ల గట్టిగా పరిస్థితిని ఎదుర్కోవాలని వారు కోరారు.

కొంతమంది రిక్విజిషనిస్టులు ఏర్పాటు చేసిన సదస్సు పార్టీ నియమ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేక మన్నాడు.

ఇస్మాయిల్ కమిషన్ నివేదిక ప్రచురణకై డి.కె. కార్యవర్గం విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 26

అత్యవసర పరిస్థితి కాలంలో మద్రాసు సెంట్రల్ జైలులో మీసా ఖైదీలపై జరిగిన అత్యాచారాలను గూర్చి వివరణ అడిగిన ఇస్మాయిల్ కమిషన్ విచారణ వివేదికను వెంటనే ప్రచురించి నిందితులపై తక్షణం అర్హులు తీసుకోవలసిందిగా ద్రవిడ కజగం కేంద్ర కార్యవర్గం నిన్న ఇక్కడ తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇక్కడ సమావేశమైన కార్యవర్గం వరద, తుపానుకు గురైన వారికి సహాయం అందేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

రాష్ట్రంలో యిటీవల శ్రీమతి గాంధీ పర్యటన జరినినపుడు నల్లజెండాల ప్రదర్శన సందర్భంగా సమాజ చేసిన అన్నికేసులను వెనుకతీసుకోవలసిందిగా మరో తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

వెనుకబడిన తరగతులవారి మహాసభను జరపాలని నిర్ణయించారు. ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన వెనుకబడిన తరగతుల కమిషన్‌ను జనతాపార్టీ యింతవరకుఏర్పాటు చేయక పోవడం వల్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. శ్రీ ఇ. వి. రామస్వామి స్మారక రహస్య విశ్వాసం విడుదల చెయ్యవలసిందిగా కూడా విజ్ఞప్తి చేసింది.

శిస్తు రెమిషన్‌కై విజ్ఞప్తి

పెద్దపూర్ పంచాయతీ సమితి సర్పంచ్‌ల తీర్మానం

విజయపురి, డిసెంబరు 26

నల్గొండజిల్లా పెద్దపూర్ పంచాయితీసమితి సర్పంచ్‌ల సమావేశం ఇటీవల నిడామనూరు సర్పంచ్ శ్రీ ఎం. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమితిలోని అయకట్టులోని మెట్ట పంటలు వర్షాభావంవల్ల పూర్తిగా దెబ్బతిన్నందున శిస్తురెమిషన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ్యులు శ్రీ నిమ్మల రాములు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

కరువు నివారణ పథకం క్రింద 1977-78లో 14 నూతన రహదార్ల నిర్మాణానికి రు. 2.80 లక్షలు, 15 మంచినీటి బావుల త్రవ్వకానికి రు. 60 వేలు కలెక్టరు మంజూరు చేశారని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జయామారావు సమావేశంలో తెలిపారు.

సమితి సిబ్బంది, ఉపాధ్యాయులు తుపాను బాధితుల నిమిత్తం ఒకరోజు వేతనం క్రింద యిచ్చిన రు. 3428-98 లను ముఖ్యమంత్రి సహాయనిధికి పంపినట్లు మండల వికాసాధికారి శ్రీ ఎం. నరహరిరావు చెప్పాడు.

ప్రణాళికా వంతం యోజన పత్రిక

కను ప్రచురిస్తున్నది. సమాచారమంత్రిత్వశాఖ దీనిని ముద్రిస్తున్నది. అసలు యోజన పత్రిక ప్రయోజనం గానీ, లక్ష్యం లేదా ధ్యేయంగానీ ప్రణాళికల గురించి ప్రజలకు సులభగ్రాహ్యంగా తెలియ చేయడం. ప్రణాళిక, పెట్టుబడులు, వివిధ రంగాలకు కేటాయింపులు, జాతీయీకరణ ప్రాధాన్యత, ప్రాజెక్టులు, వైద్యం, విద్య చేసినయితే క్రియలు-యివీ న్యాయంగా ఈ పత్రిక ప్రచురించాల్సిన విషయాలు.

కానీ అందుకు విరుద్ధంగా యీ పత్రిక కనుమరుగైనమోసపరుస్తున్నది. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక విషయాలుగాక ముఖ్యరాజకీయాలు, కుహనా ఆర్థిక విధానాలు యితర నానా చెత్తా చెదారం దీనినిత్తిన పోస్తున్నారు. పైగా భారత మాజీప్రధాని శ్రీ॥ శ్రీ॥ పండిత నెహ్రూను సంబంధించి అసత్యకరమైన నిజానిజాలనుతల్లక్రిందులుచేసే వ్యాసాలు, సంపాదకీయాలు వ్రాస్తున్నారు. ఒక ప్రక్క జాన్ మత్తయ్‌లు, పేక మేహతాలు, సన్‌బేలు, మండేలు, అర్జనైజన్లు వంటి వార పత్రికలలోనూ, గ్రంథాలయాలలోనూ శతసహస్ర "బూతు పంపాంగాలు ప్రాస్తుంటే వారికి మేము తీసిపోమన్న విధంగా కేంద్ర ప్రభుత్వం అధ్వాన్నాన నడిచే యోజనలాంటి పత్రికలో వ్యక్తిగత నిందా ప్రచారాలు పూనుకుంటున్నారు పంపారులు. కసి సంప్రదుర్వ దూషణాన్యాన నడిచే పత్రిక అన్న విమర్శన కూడాలేనిస్తున్నది దీనిముద్రాపకులు, ప్రచురకర్తలు, సంపాదక మహాశయులు.

పైగా పత్రికలలో అంగుమెడవర్సలు, క్షిప్తలు పెట్టి యితర పార్టీల అంతరంగిక విషయాలను ప్రాస్తున్నారు. కిక్కిడేషన్ అంటే పెదిరింత

"యోజన" పత్రిక ప్రభుత్వ "భజన"

దమా, బ్లాక్‌మెయిల్ చేయడమా? ప్రతిమాలడమా, బామాలడమా, బేరసారాలాడి వింతవింత ప్రశ్నలు వేస్తున్నారు. బన్సీలాల్ గురించీ, కపూర్ కమిషన్ గురించీ, మీసాగురించీ యితరత్రా ప్రణాళికా వరిదిలోనికిగానీ, పరిధాపుకూడని వ్యవహారాల గురించి వ్రాస్తున్నారు. అత్యవసర పరిస్థితి కాలంలో కాకర్ చేసిన దుర్మార్గాల గురించీ, దౌర్జన్యకాండగురించీ ప్రజాతంత్ర వ్యవస్థలను, సూత్రాలనూ పద్మంమించివేసిన హోరాల గురించి ప్రజలకు తెలియచేయడంలో ఎలాంటి తప్పులేదు. ప్రస్తుతం అనేక కమిషన్లు ముందు సాక్ష్యాలు వస్తేరాలు యివ్వడం, వాటిని పత్రికలు ప్రచురించడానికి ప్రణాళిక సంపాదకులు యోజన పత్రికలో ప్రచురించడానికి స్వేచ్ఛమైన వేదిక వుంది.

కోరికి బుద్ధిలేని అత్త తెద్దు నాకిందన్న సామెతగా అత్యవసర పరిస్థితి కాలం నుంచి కాకర్ చేసిన పనులన్నీ తమ ఆధీనంలోకి వచ్చిన జనతాపార్టీ దొడ్డికొలవలసిందిగా చేయడానికి ప్రచారాస్త్రంచేసుకోవడానికి యోజన పత్రికనుకోరి ప్రభుత్వ భజన తాళా ఉదాహరణ.

"సమాధానాలు అతిక్రమించడానికి అన్నట్టి సమాచార మంత్రి శ్రీ వి. సి. శుక్లా అయన భృత్యులు యీరోజు సమాధాన శాఖ నిర్వహించే అధ్యాపక ప్రభృతులకుతేలా ఏమిటి? గాంధేయ సోషలిజం ముసుగులో పెట్టుబడిదారీ విధానాలను తామరతంపరగా పెంచి పోషించడంచేస్తున్న కేంద్ర హోంమంత్రి శ్రీ దరబ్ సింగ్ "ఆర్థిక వివాసనీతి తంత్రికను" ప్రచురించడం, అసలు ప్రణాళికా బద్ధ ఆర్థిక విధానాలను ప్రణాళికలను వ్యక్తిపెన్ రోలింగ్ ప్రణాళికలన్న త్రిశంకుస్వర్గాన్ని సృష్టించాలన్న ప్రధాని శ్రీ మొరార్జీ అభిప్రాయవిధానాలను జీర్ణాత్మకాలు తెలుపుతం వగైరా పనులన్నీ యోజన పత్రిక కూడే విలువ ఏ పాటిది?

యోజన పత్రికా నిర్వాహకులు ఒక్కటి మిగతా అన్నీ గ్రాసేస్తున్నారు. ఆ మిగిలింది ఏమిటి? దరిత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ కనిపెట్టి అవరిస్తున్న "మూత్రపాన ప్రక్రియా సిద్ధాంతం". ప్రణాళికల గురించి ప్రజలను విద్యావంతులు చేయడానికని ప్రారంభించి ప్రచురించే యోజనను ప్రభుత్వ భజన పత్రికగా మార్చడం క్షమార్హంకాదు.

వ్యాఖ్యలు-విమర్శలు

తేళ్లు

ఆర్.ఎస్.ఎస్. అబద్ధ ప్రచారం అభూత కల్పనకు బాకాలూదటమోనా ఆలిండియా రేడియో పని!

మహాశయా!

తుపాను బీభత్సానికి అల్లాడై పోయిన వారు పోగా, వున్నవారైనా అభయానకర పరిస్థితి నుండి తేరుకొని కాస్తంత బతుకు మీద ఆశగా మనగలిగటానికి ఎవరెంత చేసిన హర్ష దాయకమే.

కానీ మాటలలో మాత్రం కోటలదాటుతూ ప్రజలకు లేనిపోని ఆశలు కలిగిస్తూ ఎవరో ఏదోచేస్తే తాము చేసినట్లు ప్రచారంచేసుకోవటం, నిజంగా సహాయపడటానికిమాత్రం ముందుకు రాకపోవటం కొందరికే చెల్లింది. అలాంటి ఆర్.ఎస్.ఎస్. జనసంఘ,ఆనంద్ మార్గం ప్రచారాన్ని రేడియో పత్రికలు (కొన్ని) కూడా మోస్తున్నాయంటే ఏమనాలి?

కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యీ నెల 13వ యుపజన, విద్యార్థి, వర్గ సాయి కార్యక్రమసంఘాల వాలంటీర్లుగా 60 మంది డిఫెన్సీవ్ సేవా కార్యక్రమాలలో పాల్గొనేందుకెళ్ళాం. అక్కడ నుండి మమ్మల్ని గణపేశ్వరంపంపారు. అక్కడ కడప,అనంతపురం, రాజమండ్రి, ఒంగోలు, కృష్ణాజిల్లాల కార్యకర్తలు 200 మంది పని చేస్తున్నారు. ఈప్రాంతంలో మా పార్టీ క్యాంపు గత నెల 25 నుంచే పని చేస్తున్నది. మానవ శవాల, పశు కళేబరాల దహనం, వెనుదొంగులు, వాసాలు, రాడులు, బట్టలు, ఆహార వస్తువుల పంపిణీ దగ్గర నుండి గృహాల నిర్మాణం, పశుల పరిశుభ్రం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

గణపేశ్వరం, వరదవారా గ్రామంలోనే యిప్పటికి 200 జాలాలు గృహాలు నిర్మించారు. బంగారు వస్తువులు కూడా మా వారికి దొరికితే వస్తువులాం వారికి అప్పగించడం జరిగింది.

అయితే యీ నెల 20 పాయంత్రం రేడియో ప్రాంతీయ వార్తలలో వరదవర గ్రామంలో అర్. ఎస్. ఎస్. వారిచేత 250 గృహాలు నిర్మించినట్లు, పశులు శుభ్రపరిచినట్లు ప్రకటించడంతో భ్రాంతి చెందాను. వాస్తవానికి ఆ గ్రామంలో అర్. ఎస్. ఎస్. కార్యకర్తలు 25 మంది మాత్రమే వున్నారు. వారి ప్రధాన కార్యక్రమం గ్రామాలు తిరగడం, ప్రజలను అలవి కలిగే మాటలు చెప్పడం, వెళ్ళిపోవడం.

ఈనెల 17వతేదీన కడపజిల్లా వాలంటీర్లు కృష్ణాజిల్లా పార్టీనాయకులు శ్రీ కేవుడుపరం గారితోను వరదవర గ్రామం వెళ్ళగా అక్కడ శవం కనిపించింది. అక్కడ క్యాంపు వున్న అర్. యస్. యస్. వారికెన్నోసార్లు చెప్పినా పనిపించుకోలేదని అక్కడి ప్రజలుచెప్పారు. మా చాపు ఆ శవాన్ని దహనం చేశాం. ఇదీ వాస్తవం. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే.

అయితే యింలాంటి కార్యక్రమం నిర్వహణలో ఆంధ్ర ప్రదేశం అభూత కల్పనలు చేయటం తమ ప్రచార దాహంలో చేయటం వల్ల ఒరిగే దేమీ వుండదు నిజమేమిటో బయటపడు దాకా తెలుసు.

ప్రధాన ప్రచార సంస్థ అయిన రేడియో కేంద్రాలను తన హస్తగతం చేసుకొని ఆర్.యస్.యస్, జనసంఘ, ఆనందమార్గాలాంటి సంస్థలకు పబ్లిసిటీనిస్తే, అమిత, అసత్య ప్రచారాల వెనుక వేస్తాన్న, స్వార్థంత్రాన్ని అర్థం ఏమిటో తెలుస్తున్నది.

ఇలాంటి అసత్య ప్రచారాలను రేడియో ద్వారా, పత్రికల్వారా ప్రకటిస్తున్న తీరు లను కఠినంగా శిక్షించి అన్ని రాజకీయ పార్టీల స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను వాస్తవాలను ప్రకటించే విధానం మంచిది.

ఇట్లు

ఎ. వి. సుబ్బారాయుడు,

రాజంపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి.

మొగలో రు.15వేలు విరాళాల వసూలు

మొగ, డిసెంబరు 26

తుపాను బాధితుల సహాయార్థం "ఆంధ్రప్రదేశ్ తుపాను బాధితుల సహాయ కమిటీ అధ్యక్షులు" శ్రీ కృష్ణదేవ్‌వాయశ్యాన వద్ద మంది కార్యకర్తలు మొన్న ఒక్కరోజునే రు. 15వేల విరాళాలు వసూలు చేశారు.

25 ఏళ్ళ క్రితం- నేడు

విశాలాంధ్ర

శనివారం, డిసెంబరు 27, 1952

సోవియట్ అమెరికాలమధ్య యుద్ధం అనివార్యం కాదు

లండన్, డిసెంబరు 25

సోవియట్ అమెరికాల మధ్య యుద్ధం తప్పనిసరి ఏమీ కాదు; అలాగేయా వరప్పరం శాంతియుత సంబంధాలు కలిగి మనగల అవకాశాలున్నాయన్న తన దృఢవిశ్వాసాన్ని స్టాలిన్ మరోసారి నొక్కివక్కాణించారు. అంతర్జాతీయ ఉద్రిక్తతను తొలగించేందుకు జనీవాలో జరుగబోయే సమావేశానికి తన సంసిద్ధతను కొరియా యుద్ధం విరమణట్ల సోవియట్ నాయకుడు అనక్తిని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌లో ప్రకాశం వర్గీయుల పునః ప్రవేశం

మద్రాసు, డిసెంబరు 25

నవ్యాంధ్ర రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడానికి గాను ప్రకాశం వర్గీయులు తిరిగి కాంగ్రెసులో చేరే అవకాశం కలదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ నేతగా శ్రీ సంజీ

తుపాను బాధితుల సహాయార్థం విరాళాలు

ఏలూరు, డిసెంబరు 25

తుపాను బాధితుల సహాయార్థం పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా పెంటపాడు మండలంలోని ప్రజలు 70 బస్తాల బియ్యం రు. 5 వేల విలువచేసే 1200 వస్త్రాలు, 15 కిలోల ఎండు మిర్చి, బుట్ట చింతపండు, 2 క్వింటాళ్ళ ఉప్పు, కూరగాయలు సేకరించారు.

తిరువూరు సమీపంలోని కోదూరు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒక రోజు వేతనం రు. 141, పాఠశాల బాల బాలికలు రు. 30, రెడ్డి జనాబు పాఠశాల ఉపాధ్యాయులు రు. 14 విరాళంగా యిచ్చారు.

గూడవల్లి పరిషత్ హైస్కూలు సిబ్బంది, విద్యార్థులు రు. 485 విరాళంగా యిచ్చారు.

కృష్ణాజిల్లా యలమర్రు గ్రామ పంచాయతీ సిబ్బంది ఒకరోజు వేతనం రు. 120 విరాళాన్ని కలెక్టర్‌కు పంపారు.

తణుకు తాలూకా లక్ష్మీనారాయణపురం శ్రీ పూజీ యువజన సంఘం రు. 400 విలువ చేసే దుస్తులను ఉప్పిపాలెంలో పంపిణీ చేసింది. శ్రీ యుతులు బి. సాంబశివరావు, పి. విశ్వనాథం, పి. సోమరాజులు, యువ సమన్వయ కమ్యూనిస్టుపార్టీ ఏలంటిల్లి పోయంతో పంపిణీ చేశారు.

అర్గపూర్‌లో యిటీవల ప్రవాసాంధ్ర కళా పరిషత్తువారు స్వర మాధురి (గ్రామ్ ఫోన్) రికార్డు సంగీత కార్యక్రమం ద్వారా వసూలయిన మొత్తానికి మరి కొంత రు. 501 ల విరాళాన్ని ముఖ్యమంత్రికి పంపారు.

హనుమాన్‌జంక్షన్ తాలూకా చిలుకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు రు. 10 బస్తాల బియ్యం, రు 200 వసూలు చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిషత్ కోవి 6 బస్తాల ధాన్యం సంపాదించారు.

తెనాలి తాలూకా చిలుమూరులోని శ్రీరామకృష్ణ కళాశాల ఉపాధ్యాయులు, యితర సిబ్బంది ఒకరోజు వేతనం విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

తిరువూరు సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు సహాయనిధికి రు 1116 లు విరాళంగా యిచ్చింది. బ్యాంకు సిబ్బంది. ఒకరోజు వేతనం రు 695లను సహాయనిధికి పంపారు.

గొల్లపూడిలోని శ్రీ పోసాని నరసింహచౌదరి ఉన్నత పాఠశాల సిబ్బంది ఒక రోజు వేతనం రు. 302 లను విరాళంగా ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారు.

చిలకలూరిపేటలోని వాణిజ్య సంస్థల సమితిలోని పేర్లపాడు పంచాయతీ పరిధిలో తుపాను బాధితులకు రు. 10 వేలు పంచవచ్చే వస్త్రాలు, వస్తువులు పంపించారు.

పత్తుపల్లి అభిలషక కమిటీ

పత్తుపల్లి, తిరువూరు తుపాన్ బాధితుల సహాయక కమిటీల ఆధ్వర్యాన దివి తాలూకా పల్లెగూడెం గ్రామాల్లో సహాయం అందజేయడం జరిగింది. పత్తుపల్లి కమిటీ ఆధ్వర్యాన రు 35 వేల విలువ గలిగిన వస్త్రాలు, పాత్రలు, లాంతర్లు, బియ్యం, కిరోసిన్ పంచిపెట్టారు. తిరువూరు కమిటీ ఆధ్వర్యాన రెండవ దఫాగా రు 5 వేల విలువ గలిగిన బాపలు, బియ్యం, వస్త్రాలు, కిరోసిన్ పంచిపెట్టారు.

తిరువూరు బస్టాండ్ రు. 1200 విలువగల 96 స్టాలు బావదేవరపల్లిలో పంచిపెట్టింది. ఈ కార్యక్రమంలో 150 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

లయోలా కాలేజి విద్యార్థుల, సిబ్బంది స్వచ్ఛంద సేవ

విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజికి చెందిన 6 గురు సిబ్బంది, 120 మంది విద్యార్థుల దళం ప్రతిరోజు దివి, బందరు తాలూకాలలో తుపానుకు గురైన ప్రాంతాలకు వెళ్ళి శిబిరాలను రూపొందించడం, మృతదేహాలను, పశువుల కళేబరాలను ఖననం చేయడం తదితర సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

బట్టు హరిబాబు ఔదార్యం

గుంటూరుజిల్లా, రేపల్లెకు చెందిన ప్రసంస్థ తెలుగు మహాసభం కళాకారుడు గేయ రచయిత శ్రీ బట్టు హరిబాబు తాను రచించిన గేయాలను తుపాను బాధితుల సహాయార్థం ఉచితంగా యివ్వడానికి నిర్ణయించుకున్నారు.

ఆ గేయాలను ప్రచురించి వచ్చిన మొత్తాన్ని బాధితులకు పంపవలసిందిగా ఆయన ప్రచురణకర్తలను కోరారు.

పేరూరి గ్రామస్థులు 1300 పాత వస్త్రాలు, 50 కిరోసిన్ లాంతర్లు, 32 పంట పాత్రలు, రు. 210 నగదు విరాళంగా యిచ్చారు.

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా యల్. ఎన్. పురం గ్రామస్థుల తరపున శ్రీ దాపూజీ యువజన సంఘ సభ్యులు శ్రీయుతులు బొడ్డాటి సాంబశివరావు, యిం. విశ్వనాథం, పి. సోమరాజులు, తిర్లిపాలెంలోని హరిజనులకు 33 దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు యం. గోపాలం సహకరించారు.

మొత్తి యువజన సంఘం ఆధ్వర్యాన గణపేశ్వరం, ఏర్రవిపరగరువు హరిజన వేట గ్రామస్థులకు 35 బస్తాల బియ్యాన్ని పంచిపెట్టారు.

విజయవాడలోని సౌత్ యూస్టన్‌రోడ్‌వేస్ సంస్థ దివితాలూకా నిదావాలు 20 గ్రామాలలో యీ నెల 5 నుండి సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

ఈడుపుగల్లు జిల్లా పరిషత్తు సున్నత పాఠశాల సిబ్బంది ఒకరోజు వేతనం రు. 305లు విరాళంగా యిచ్చారు. ఆ పాఠశాల పౌర్ణమి విద్యార్థులు యింటింటికి తిరిగి రు. 227. వసూలు చేశారు. పాఠశాల విద్యార్థులు రు. 95 విరాళమిచ్చారు. ఆ మొత్తంతో పంచదార్తలు కొనుగోలుచేసి దివిసీమలో కోసూరు గ్రామవాసుల వేటపాలెంలోని 110 హరిజన కుటుంబాలకు పంపిణీ చేశారు.

విజయనగరం మున్సిపల్ కార్మికులు ఒక రోజు వేతనం రు. 2,944 ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు ద్వారా పంపారు.

ఆంధ్రా ఆయిల్ అండ్ కేక్ ఫ్యాక్టరీ కార్మికులు ఒకరోజు వేతనం రు. 401 విరాళాన్ని విశాఖ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి ద్వారా విశాలాంధ్ర తుపాను బాధితుల నిధికి పంపించారని యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరాజు తెలియచేశారు.

చిట్టివలస జూట్‌మిల్ వర్కర్సు యూనియన్ పజ్ఞప్తి మేరకు విజయనగరం ఆంధ్రా ఆయిల్ అండ్ కేక్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరాజు రు. 101 విరాళంగా చిట్టివలస లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామునాయుడుకు అందచేశారు.

కడపజిల్లా పోరుమామిళ్ళ సమితిలో అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులు ఒక కమిటీగా ఏర్పడి పోరుమామిళ్ళ, కలసపాడు, పేరూరు పేట, నరసాపురం, ప్రాహ్మణపల్లి గ్రామాలలో రు. 4 వేల 2,200 బట్టలు సేకరించారు.

పై మొత్తానికి దుప్పట్లు చీరెలు, పంచెలు, తువ్వాళ్ళు కొని దివి తాలూకా పెద్దకమ్మవారిపాలెం గ్రామంలోని 273 కుటుంబాల వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు శివమాల కృష్ణారావు, జి. అబ్దుల్ ఖాదర్, కె. శీతారామయ్య, కె. కృష్ణమూర్తి, పి. జహీర్ దీన్, సి. రంగన్న, ఆర్ వి సుబ్బన్న, మహబూబ్ సయ్యద్ పాల్గొన్నారు.

విజయవాడ సత్యనారాయణపురం లోని ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం మునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులందరు ఒకరోజు వేతనం రు. 605 ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి పంపారు.

అత్తిలి ప్రభుత్వ బాలుర వసతి గృహం వార్డెన్, సిబ్బంది, విద్యార్థులు రు 450 వసూలుచేసి ఆ డబ్బుతో దీరెలు, జాకెట్లు, పంచెలు, తువ్వాళ్ళు, బనియన్లు కొని కొమ్మర, కొమ్మరపాకలు, కొండేపాడు, ఈడూరు, పాలూరు, అత్తిలి, మానవల్లూరు, పొంతువారిపాలెం గ్రామాలలోని హరిజనులకు పంచిపెట్టారు.

పశ్చిమ గోదావరిజిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీ టి. ఇందిరాదేవి మహిళాసంఘం తరపున ఈనెల 18 తేదీన అవనిగడ్డ భావదేవరపల్లి తలగడదీవి వెళ్ళి దాదాపు రు 1000 విలువైన దుప్పట్లు రవిక బట్టలు బియ్యంపాతదీరెలు వగైరాలు తుపాన్ బాధితులకు పంచిపెట్టారు.

12వ తేదీన శ్రీమతి పల్లూరి శేషగిరిమ్మ శ్రీమతి ఆవంట అలివేలు నాయకత్వంలో 6 గురు మహిళల జట్టు 10 బస్తాల బియ్యం ఒక బస్తా పెసరపప్పు చింతపండు పాత బట్టలు తలగడదీవి సార్లగొంది నాగాయలంక గణపేశ్వరం గ్రామాల్లో పంపిణీ చేశారు.

భూసంస్కరణలు అమలు చేయాలని డిమాండ్

త్రిపురాన, డిసెంబర్ 26

భూసంస్కరణలను అమలు చేయాలని, పేదల ఇళ్ళస్థలాలకు పట్టాలుఇవ్వాలని ఈ నెల 20న ఏడేళ్ళపర గ్రామంలో జరిగిన త్రిపురాన తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ సదస్సు డిమాండ్ చేసింది.

సదస్సుకు శ్రీ గంటేటి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ పాలవలస రామన్న స్వాగతం చెప్పారు.

సదస్సులో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకట నరసయ్య, తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ పెదపాటి వెంకట్రావు ప్రసంగిస్తూ వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించుకొనుట, ఐక్యంగా పోరాటాలు జరపాల్సిన అవసరతను వివరించారు.

భూసంస్కరణలను అమలు చేయాలని, పేదల ఇళ్ళస్థలాలకు పట్టాలుఇవ్వాలని, కనీస వేతనాలచట్టం అమలుపరచాలని, అధికధరలను అరికట్టే చేయాలని సదస్సు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ తీర్మానించారు.

ఆ తర్వాత శ్రీ కిలారి రాములు అధ్యక్షులుగా, శ్రీ నివ్వాళి సూర్యారావు ఉపాధ్యక్షులుగా, శ్రీ గంటేటి సూర్యనారాయణ కార్యదర్శిగా, శ్రీ సలారి రమేను సహాయ కార్యదర్శిగా, మరో 16 మంది కార్యవర్గ సభ్యులతో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది.

తుపాన్ బాధితుల పునరావాసానికి తక్షణ చర్యలు : హైదరాబాద్ నగర మహిళా మహాసభ విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబరు 25

తుపాను బాధితులకు సహాయం, పునరావాస కల్పనకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఇక్కడ షాదిఖానాలో ఇటీవల జరిగిన హైద్రాబాద్ మహిళా సమాఖ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

మహాసభకు వివిధ కాలనీల నుండి దాదాపు 150 మంది ప్రతినిధులు హాజరయారు. మహిళా సమాజన విద్య ఉద్యమంలో అవార్డు పొందిన శ్రీమంత సాక్షినారాయణకత్వాన గల కస్తూరిదా మహిళా కేంద్రం (మహిళా సమాఖ్యశాఖ) ఈ మహాసభకు ఆతిథ్య మిచ్చింది.

సభలో డా॥ సద్భావతిశాస్త్రి సందేశమిస్తూ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మహిళా సమాఖ్య నిర్వహించిన పాత్రను వివరిస్తూ, ఆ ప్రభావంతో సమాఖ్య భవిష్యత్తులో తన కార్యక్రమాలను ముందుకు తీసుకొని పోగలదని అన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీమతి గాయత్రీదేవి కార్యదర్శి నివేదికలో విస్తృతస్థాయి మహిళా ఉద్యమానికై సమాఖ్య తీసుకొన్న చొరవను మహిళా హక్కులపై నిర్వహించిన సదస్సును, సమాఖ్య నిర్వహించిన వివిధ కార్యక్రమాలను తెలియచేశారు.

అంతకుముందు ఎస్. ఎఫ్. ఐ. దక్షిణ్య కోశాధికారి శ్రీమతి రీటాసేన్ సభను ప్రారంభిస్తూ సోషలిస్టు దేశాల్లోను బ్రిటన్, అమెరికా దేశాల్లోను గల మహిళా ఉద్యమాలను వివరించి, పోషకీకి వ్యతిరేకంగా జరిగే సాధారణ పోరాటంలో మహిళలు తమ పోరాటాన్ని జత పరచాలని కోరారు.

మహిళా సంక్షేమం అధ్యక్షురాలు శ్రీమతి చెల్లాయమ్మ ప్రసంగిస్తూ ప్రభుత్వం మహిళలకు కల్పించిన సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

సభ ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి బిడ్రాణి గౌడ్ స్వాగతం చెప్పారు.

శ్రీమతి కాంత సాక్సేనా వందన సమర్పణ చేశారు.

మహాసభ అధిక ధరలను అరికట్టాలని, బారికలను యువతులను కొనుగోలుచేసి అరబ్ దేశాలకు అమ్మడాన్ని నిరోధించాలని, ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలనిప్రభుత్వాన్ని కోరుతూ కొరుతూతీర్మానించింది.

హరిజనులపై అత్యాచారాల వ్యతిరేక సదస్సు

సల్లొండలో కార్యాచరణ కమిటీ ఎన్నిక

తుపనగిరి, డిసెంబరు 25

నల్గొండ జిల్లాలో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా యీనెల 11 న స్థానిక టౌన్‌హాలులో సదస్సు జరిగింది.

మొత్తం 7 తాలూకాలనుండి 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ సుంకం అబ్బాలు అధ్యక్షత వహించారు.

సదస్సులో శ్రీ సుందరయ్య కడపర్తి గ్రామంలో జరిగిన భూస్వాముల దాడిని, హరిజనులను లొంగదీసుకునేందుకు సాగిస్తున్న కుట్రలను వివరించారు.

తర్వాత తాలూకా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ బి. రామచంద్రయ్య భూస్వాముల దాడిని నిరసిస్తూ జిల్లా నలుమూలల నుండి 3 వేల మంది సమీకృతులై హరిజన శాసనసభ్యులు స్థానిక పార్లమెంటు సభ్యులు ఒకరు, యితర హరిజన ప్రతినిధులు యీ ఘాతుకాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తెచ్చినా జిల్లా అధికారులు పట్టించుకోని కారణంగానే మరో ఘాతుకం జరిగిపోయిందని, ఇలా అనేకగ్రామాలలో భూస్వాముల దాడులు పెచ్చరిల్లాయని, అధికారుల బాధ్యతా రహిత వైఖరి నిశితంగా ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వభావాలను పేర్కొంటూ పేద, వెనుకబడిన వారంతా ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత శాసనసభ్యులు శ్రీ ఎర్లగోవయ్య, మాజీ శాసనసభ్యులు శ్రీ ఉప్పుల ముత్తారు, శ్రీ వై. పెద్దయ్య, యింకా శ్రీయుతులు జి. యల్లయ్య, బి. రాములు, విశర్ బి. జంగయ్య. యం. మైసయ్య, ప్రకాశ రాములు, ఎంకులు తదితరులు మాట్లాడారు.

అనంతరం శ్రీ బి. రాములు అధ్యక్షులుగా శ్రీ జి. ఎల్లయ్య ప్రధాన కార్యదర్శిగా, 5 గురు ఉపాధ్యక్షులు. మరో 7 గురు కార్యదర్శులుగా, శ్రీ డి. నాగేశ్వరరావు కోశాధికారిగా, మరో 19 మంది కార్యవర్గ సభ్యులుగా ఒక కార్యాచరణ సంఘం ఎన్నుకోబడింది.

గవర్నర్‌కు తెనాలి తాలూకా రజకుల మెమొరాండం

తెనాలి, డిసెంబరు 25

రాష్ట్రగవర్నరు శ్రీమతి కారదాముఖర్జీ, యీనెల 20న తెనాలి పర్యటనకు వచ్చిన సందర్భముగా తెనాలితాలూకా రజకజన సేవా సంఘంతరపున శ్రీయుతులు మర్రిపూడి నరసింహారావు, పెనుమాక శ్రీరాములు ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ తాలూకాలో కొన్ని నింకు ప్రాంతాలను కూడా పొగాట్టుకున్న రజక కుటుంబాలయిన్పు, వృత్తి పరికరాలు సర్వం తుడిచిపెట్టుకుపోయి నిరాశ్రయులుగా, నిరాదరులుగా అలమటిస్తున్నారని వారు పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి వృత్తి సామాగ్రి నిమిత్తం రు. 500 వొప్పున కనీసధన సహాయం చేయాలని, రజక సహకార సొసైటీలకు ప్రభుత్వం యిచ్చిన ఆర్థికసహాయం తాలూకా కనీసం ఒక సంవత్సరం వసూళ్ళనయినా వాయిదా వేయాలని, యిప్పు పోయినవారికి యింటికి రు. 400 అయినా యివ్వాలని, హరిజన, గిరిజనులకిస్తున్న యితర తరహా సహాయాలు వీరికి కూడా అందజేయాలని వారు కోరారు.

గోధుమ పంటకు ఎరీస్ ఎగ్రోమిన్ విశిష్టత

బొంబాయి, డిసెంబరు 25

గోధుమ పంటకు చెలెటెడ్ రూపంలో వున్న ఎరీస్ ఎగ్రోమిన్ వాడటం వలనకొన్ని సందర్భాల్లో అత్యంత అధికంగా 117 శాతం వంట దిగుబడి వచ్చినట్లు ప్రయోగాత్మకంగా రుజువైంది.

ఎరీస్ ఎగ్రోమిన్‌లో జింకు, ఇనుము, రాగి, మాంగనీస్, మెగ్నీషియం చెలెటెడ్ రూపంలోను, బోరాన్, మోలిబ్‌డినం ప్రధాన భాగాలుగాను వున్నాయి.

ఎరీస్ ఎగ్రోమిన్ పూర్తిగా నీటిలో కరుగుతుంది. మొక్కకు అనుకూలమయినరూపంలో అందడం చేత, మొక్క ఈ ద్రావణాన్ని పూర్తిగాను ఏ విధంగాను వృధాగాకుండాను పొందగలుగుతుంది.

అరకేజి ఎగ్రోమిన్ బరీదు రు. 20. ఇది 150 లీటర్ల నీటిలో కలుస్తుంది. ఒక ఎకరం అరుకులపై ఒకసారి చల్లడానికి సరిపోతుంది. గ్రోమిన్ తయారుదార్లు సాధారణంగా రెండు సార్లు చల్లాలని సిఫార్సు చేస్తున్నారు.

ఇంకా వివరాలకు అగ్రికల్చరల్ అడ్వయిజర్ ఎరీస్ గ్రూపెస్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ పోస్టుబాక్సు నెం: 9417 అంధేరీ ఈస్టు బొంబాయి-93 నుండిపొందవచ్చును.

హైదరాబాద్, డిసెంబరు 25

డిసెంబర్ 28న ఇక్కడ జరగాల్సివున్న రాష్ట్ర స్థాయి యువజనత సదస్సు డిసెంబరు 31 తేదీకి వాయిదా పడిందని ఆ హ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కె. జంగంరావు తెలియ చేశారు.

చిట్టి పొట్టి పాపల చిన్నారి గొంతుల్లో విషాదగీతాలు; యువ కళాకారుల ప్రదర్శనలు

గోదావరి ఖనిలో తుపాను బాధితుల నిధి సేకరణ !

గోదావరిఖని, డిసెంబరు 25

తుపాను బాధితుల సహాయం కోసమా చిట్టి పొట్టి పాపలు తమ చిన్నారి గొంతుల్తో విషాద గీతాలాలపిస్తే, యువ కళాకారులు రంగస్థలంపై ప్రదర్శన లిచ్చి పసూళ్ళు సాగించారు.

గోదావరిఖని యువజన, విద్యార్థి సమితులు, ప్రజానాట్యమండలి చేసిన యీ చొరవ ప్రజలను కదిలించింది. కన్నీరు కార్పించింది.

ప్రజా నాట్యమండలి వారు స్థానిక జి.ఇ.ఆర్. క్లబ్‌లోయిచ్చిన "మనుషులొస్తున్నారు జాగ్రత్త" "బుక్క"నాటికలప్రదర్శనంద్వారా రు. 800 వసూలైంది.

ఇంతేకాక, యువ కవులు కృష్ణమురళి, జాకబ్, సత్యనారాయణ, స్వామిలపై వ్రాయబడిన విషాద గేయాల్ని ప్రజానాట్యమండలి గాయకులు స్వామి, జాకబ్, రాజలింగం, దేవరాజులు గొంతెత్తిఆలాపిస్తుండగా చిన్నారి పాపలు రాజమణి, దూన్సీ, విక్టోరియా, వసంత, సంబిలాదేవి తదితరులు బోరుపట్టి ఏడుస్తూ రు. 600 లు మూడు బస్తాల బియ్యం సుమారు రు. 300 విలువ చేసే కొత్త బట్టలు, పాతబట్టలు సేకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ నారాయణ నాయకత్వం వహించారు.

కావలిలో పుస్తక ప్రదర్శన

కావలి, డిసెంబరు 25

కావలి జవహర్ భారతి హాలులో నెల్లూరు సిటీ ఎంటర్ ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

ప్రదర్శనను జవహర్ భారతి ప్రిన్సిపాల్ శ్రీ యం. పట్టాభిరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రదర్శన డిసెంబర్ 16 నుండి 20 వరకు నిర్వహించబడింది. ప్రదర్శనలో పుస్తకాలు దాగా అమ్మకం జరిగినట్లు నిర్వాహకులు తెలియ చేశారు.

రైతులకు శిక్షణాశిబిరం

కావలి పంచాయతీ సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 19 నుండి 21 వరకు సహకార సంఘాల సభ్యులకు, బలహీన వర్గాలకు చెందిన రైతులకు శిక్షణాశిబిరం నిర్వహించబడింది.

వ్యవసాయిక శాఖ డిప్యూటీ డైరక్టర్ శ్రీ పి. పాలసుబ్రహ్మణ్యం శిబిరాన్ని ప్రారంభించారు.

రోజూ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు [illegible] ఇచ్చారు.



బందరు తాలూకా చిన్నాపురంలో గృహాలు నిర్మిస్తున్న గుంటూరు కార్పెంటర్స్ యూనియన్ వలంటీర్లు, తిరుపూరు యువజనులు

ప్రణాళికేతర సాయం, ప్రభుత్వం ద్వారా ఆహార పదార్థాల వ్యాపారం జరగాలి

తణుకు, పెద్దాపురం పట్టణాల కమ్యూనిస్టుపార్టీ మహాసభల డిమాండ్

తణుకు, డిసెంబరు 26

తుపానులో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రణాళికేతర ఆర్థిక సహాయం అందించాలని, ఆహార పదార్థాల స్వేచ్ఛా వ్యాపారాన్ని అరికట్టి ప్రభుత్వం చేపట్టాలని తణుకు, పెద్దాపురం; పట్టణాల కమ్యూనిస్టు పార్టీ మహాసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

తణుకు మహాసభ

తణుకు పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ యీనెల 13న శ్రీ చిలికిరాములు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. ఎల్ మహేంద్ర రాజకీయ రిపోర్టు యిచ్చారు. ఇంకా జిల్లా పార్టీ కార్యదర్శి పట్ల సభ్యులు శ్రీ బి ఎన్ రాజు. తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటస్వామి మహాసభలో ప్రసంగించారు.

శ్రీ చింతకాయల చంద్రరావు కార్యక్రమ నిర్మాణంపై కార్యదర్శి నివేదిక నిచ్చారు.

అనంతరం శ్రీ చింతకాయల చంద్రరావు, కార్యదర్శిగా, శ్రీ టి. జయరాం, జి ఎన్ ఆర్ శంకర్ సహాయ కార్యదర్శులుగా, మరో 14 మందితో నూతన కార్యవర్గం ఎన్నికైంది.

తుపాను బాధితులకు పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున రు. 120 విరాళం ప్రకటించారు.

తాలూకా మహాసభకు 22 మందిని ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

పెద్దాపురం

పెద్దాపురం పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ పెద్దాపురం దేవాంగ సేవా సంఘ భవనంలో యీ నెల 16 న శ్రీ గుత్తి మల్లికార్జునరావు, శ్రీ కందికొండ శ్రీరాముల అధ్యక్షతన జరిగింది.

జిల్లా పార్టీ నాయకులు శ్రీ అల్లూరి వెంకటరామరాజు దేశ రాజకీయ పరిస్థితి, పార్టీ కార్యక్రమం వివరించారు.

శ్రీపోతుబత్తుల అప్పారావు కార్యదర్శి నివేదిక నిచ్చారు.

అనంతరం పార్టీ కార్యక్రమాలు, పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంపై పలువురు చర్చలలో పాల్గొన్నారు.

ప్రారంభంలో పోలీసుల దమనకాండకు బలై పోయినట్ల మరణించిన బసవరాజుకు, తుపానుకుగురైన ప్రజలకు మహాసభ శ్రద్ధాంజలి పటించింది.

పెద్దాపురం మహారాణి అన్న సత్రం భూములు పేద రైతులకే యివ్వాలని పెద్దాపురం ప్రభుత్వాస్పత్రిలో ఎక్సరే ప్లాంటు ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలుకూడా ఆమోదింపబడ్డాయి.

అనంతరం 9 మందితో పట్టణ పార్టీ నూతన కమిటీ జిల్లా మహాసభ ప్రతినిధుల ఎన్నిక జరిగింది.

పెద్దాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ

పెద్దాపురం తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ దేవాంగ సంఘ భవనంలో ఈ నెల 19న శ్రీ బళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకట నరసయ్య, జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ పెదపాటి వెంకటరావు దేశ రాజకీయ పరిస్థితులు, వ్యవసాయ కార్మికుల స్థితిగతులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరాన్ని వివరించారు.

18 గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా శ్రీ ర్యాలి వీరభద్రరావు స్వాగతం చెప్పారు. శ్రీ అడబాల నారాయణరావు అధ్యక్షులుగా, శ్రీ బళ్ల అప్పారావు శ్రీ సకిలే నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా డా॥ ర్యాలి వీరభద్రరావు కార్యదర్శిగా 18 మందితో నూతన కార్యవర్గం ఎన్నికయింది.

పూరేగింపు, డిప్యూటీ కలెక్టర్ వద్దకు రాయబారం

మహాసభానంతరం ప్రతినిధులు పూరేగింపుగా డిప్యూటీ కలెక్టర్ వద్ద వెళ్ళి తాలూకాలోని వివిధ గ్రామాల సమస్యలపై దరఖాస్తు లిచ్చారు. తర్వాత ప్రతినిధివర్గం ఆర్. డి. ఓ ను కూడా కలుసుకుని ఇళ్ల స్థలాలు బంజరు భూములు వగయిరా సమస్యలు వివరించారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు పెదపాటి వెంకటరావు, భూపతి వెంకట నర్సయ్య, బళ్ల అప్పారావు, నక్కిన పరుక్షం, అడబాల నారాయణరావు తదితరులు వున్నారు.

సంతసూతలపాడు - రామచంద్రపురం రోడ్డు అధ్వాన్న పరిస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు డిసెంబరు 26

ఒంగోలుజిల్లా కేంద్రమైన తర్వాత ఒంగోలు తాలూకాకు పరిసర ప్రాంతాల గ్రామాలన్నీ సర్వతోముఖ అభివృద్ధి చెందవచ్చునని ప్రజలు ఆశించారు. జిల్లా కేంద్రమయిన ఒంగోలుకు 6 మైళ్ళ దూరంలో వుండికూడా 20 సంవత్సరములనాడు ఈ గ్రామాలు ఎలాంటి పరిస్థితిలో ఉన్నవో ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితిలోనే ఉన్నవనటలో సందేహం లేదని ఈనెల 16వ తేదీన ఆ ప్రాంతాలకు వెళ్ళిన రాష్ట్ర మంత్రి శ్రీ కొండా నారవ రెడ్డి ఒప్పుకోక తప్పలేదు.

సంతసూతలపాడు నుండి తుండ్రపాలెం, గుమ్మనంపాడు, దొడ్డువారిపాలెం, చిలకపాడు తక్కెళ్ళపాడు, భట్లమాదవరం, మద్దులూరు వేములపాడు గ్రామాల మీదుగా రామచంద్రపురం వరకు మోకాటిలోతు గుంటలతో రోడ్డు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది.

ఒక గిర్నిటీ స్త్రీని ఒంగోలు తీసుకు పోవుచుండగా ఆ గతుకుల రోడ్డుపై నడుస్తున్న బస్సులోనే ప్రసవించినట్లు ఒక గ్రామస్తుడు తెలిపాడు.

ఈ ప్రాంతపు ప్రజలు పూర్తిగా వ్యవసాయము మీద ఆధారపడి జీవించుచున్నారు. ఇప్పట ఒక ప్రాంతంగా నున్న గ్రామము కొన్నింటిని ఒంగోలు సమితిలో మరికొన్నిటిని మద్దిపాడు సమితిలో కలిపినందున యీ గ్రామాల అభివృద్ధి విషయం సమస్యయం సాధించుటకే ఎవరును పూర్తి శ్రద్ధ వహించనందున యీ గ్రామముల అభివృద్ధి పూర్తిగా కుంటుబడివున్నది. దాదాపు 20 సంవత్సరాల క్రితం సంతసూతలపాడు నుండి రామచంద్రపురం వరకు మట్టిరోడ్డు వేసినప్పుడు. అది యీనాడు మోకాలులోతు గుంటలలో ఉన్నది. మరలా ఆ రోడ్డు బాగుచేసిన పాపానపోలేదు అని ఆ ప్రాంత ప్రజలు చెపుతున్నారు.

ఈ గ్రామంలోదాదాపు పుగాకుముఖ్యమైన వాణిజ్య పంటగా నున్నది. దాదాపు 1000 బ్యారన్లు ఈ ప్రాంతములో కలవు. సంవత్సరం మొత్తం రోజులు రవాణా చాలా అవుసరంగా వుంటుంది. పుగాకు నాడు దగ్గరనుండి దానిని కొన్నవారు బొగ్గులు మరియు వండించిన పుగాకు రవాణా చేయుట ఎంతయో అవుసరమై యున్నది. మిగిలిన కాలంలో పశుగ్రాసము, ధాన్యము, మొదలయిన వాటి రవాణాకు ఎట్టి అవకాశం లేక ప్రజలు నానా యిబ్బందులకు గురిఅవుచున్నారు. వర్షాకాలం దాదాపు సెప్టెంబరు నుండి డిశంబరు వరకు రవాణా వీలుకానందున ఆ ప్రాంత ప్రజలు పడు యాతన చెప్పనలవి కాని విధి. రోజులు దాదాపు వెయ్యిమందికి పైగా ఈ పరిసర ప్రాంతాల నుండి ఒంగోలు పట్టణమునకు తమ స్వంత పనులకై ప్రయాణం చేస్తుంటారు. కాని యిప్పటికయినా ఆప్రాంత ప్రజలకు శాశ్వత రోడ్డు వేసినయెడల రవాణా సౌకర

శారదానది వరదలకు గురైన ప్రాంతాలకు పూర్తి శిస్తు రెమిషన్ ఇవ్వాలి: శాసనసభలో శ్రీసన్యాసిరావు డిమాండ్

హైదరాబాదు, డిసెంబరు 26

విజయవాడ జిల్లాలో శారదానదికి వచ్చిన వరదలు రోనలు, మేరమేరుక పోయిన వంటపొలాలకు ప్రభుత్వం పూర్తి శిస్తురెమిషన్ ప్రకటించాలని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ బోయిన సన్యాసిరావు నేటి శాసనసభలో డిమాండ్ చేశారు.

తుపాను, ఉప్పెనలపై నేటి చర్చలో పాల్గొంటూ శ్రీ సన్యాసిరావు అనకాపల్లి, ఎలమంచిలి, మార్టగుంట, తుని, చోడవరం తాలూకాలలో శారదా నదికి 60 కి పైగా గండ్లు పడ్డాయని, వందలాది వంట పొలాలు నీట మునిగి నష్టపోయాయని తెలియ చేశారు.

20 మంది ప్రాణాలు కోల్పోయారు. వేయికి పైగా పశువులు మరణించాయని శ్రీ సన్యాసిరావు పేర్కొంటూ చేతి కందాల్సిన వంట, చేతి క్రింద పశువులు పోయి రైతు దైన్య స్థితిలో వున్నాడని, ప్రభుత్వం ఆదుకోవాలని, శాశ్వత వరద నివారణ చర్యలు చేపట్టాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మాదిరిగా నిర్వాసిత గ్రామాల్లో పక్కా గృహనిర్మాణం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

వర్షాది గ్రామంలో 4 వందల హరిజనుల ఇండు వరదలో కొట్టుకుపోగా, అగ్ని భాధితులలో సమంగా 150 రూపాయలు యిస్తే సరిపోదని, వారు తిరిగి నిలదొక్కుకొని వుండటానికి వీరి ఏర్పాటు కొనేందుకు అన్ని విధాల ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

శాశ్వత వరద నివారణ చర్యలు

ఈ ప్రాంతంలో నివసించే పేదలందరికీ నివాసగృహాలు నిర్మించి, శాశ్వత వరద నివారణ చర్యలను ఉధృతంగా బోర్డర్స్ ద్వారా అమలుపరచాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మాదిరిగా నిర్వాసిత గ్రామాల్లో పక్కా గృహనిర్మాణం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

5, 6 రోజులపాటు నీటిలో పడివున్న పంట పొలాలను సర్వేచేసి దిగుబడిని అంచనా వేయాలనుకోవటం శిస్తురెమిషన్ రాకుండా చూడాలని అధికారులు ప్రయత్నిస్తుండటం సరయిన పద్ధతి కాదని ఆయన విమర్శించారు.

చేతివృత్తి దారులకు ఖాదీ బోర్డుచేరు 1.3 కోట్లసాయం

విజయవాడ, డిసెంబరు 26

తుపాను, ఉప్పెన బీభత్సానికి గురియైన కృష్ణా, గుంటూరు, ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రభుత్వం వారి చేతివృత్తులవారి పునరావాసానికి ప్రత్యేక పథకం సంవత్సరం (1977-78) మొత్తం బడ్జెట్ రు. 1.30 కోట్లు ఖర్చు చేయవలసిందిగా రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డుకు ఆదేశాలు యివ్వడం జరిగిందని ఖాదీ గ్రామీణ, పరిశ్రమల కమిషన్ (బొందాయి) చైర్మన్ శ్రీ హోమరల్ వేదాలంకార్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ప్రత్యేకం రు. 24 లక్షలు ఖర్చుచేయడం జరిగిందనీ ఫలితంగా దాదాపు 2000 మంది చేతి వృత్తులవారు తమ తమ వృత్తులను కొనసాగించుకుంటున్నారని ఆయన తెలిపారు.

తుపానుకు గురైన ప్రాంతాల్లో శ్రీ సోమదత్తోపాటు, ఉపాధ్యక్షులు శ్రీ కతియాగొండియా, కమిషన్ సభ్యులు శ్రీ డి. వి. ఎంగ్రేకర్, రాష్ట్రీయోద్యోగ చైర్మన్ శ్రీ వి. శ్రీరాములు పరిశీలించారు. వారితోపాటు విన్నవించిన వారిలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ పై. నారాయణస్వామి కూడా వున్నారు.

ఖాదీ గ్రామ పరిశ్రమల పథకాలతో ప్రత్యక్ష సంబంధమున్న 6 వేల మంది చేతివృత్తుల వారు దెబ్బతిన్నారని, ఇందులో 5 వేలమంది నూలు పడికేలవారు, 500మంది చేనేత కార్మికులు, మరో 500 మంది కార్పెంటర్లు, కుమ్మరులు, చర్మకారులు, కంసాలులు, తదితరులు వున్నారన్నారు. వారికి వెంటనే పునరావాసం కల్పించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు.

నూలు వడికేవారికి చర్కాను, చేనేత కార్మికులకు మగ్గాలు, యితర వస్తువుల సౌకర్యాను కల్పించాలని, ప్రతి చర్కాకు రు.15, మగ్గానికి రు. 400 ఖర్చవుతుందని ఆయన వెల్లడించారు.

చేనేత కార్మికుని గృహ నిర్మాణానికి సగటున రు. 500 అవసరమౌతుందని ఆయన చెప్పారు. ఇలు చేతివృత్తుల వారికి గృహాలను నిర్మించే నిమిత్తం బ్యాంకు సంస్థలతో సంప్రదించి వారుపై సహాయం పొందాలని కమిషన్ భావిస్తున్నదన్నారు.

పైన తెలిసిన 6000 మంది చేతివృత్తుల వారే గాక 4 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది వున్నారని, వీరంతా ఖాదీగ్రామీణ పరిశ్రమల పథకాలతో సంబంధం లేనివారని, వారికి కూడా సహాయం చేయడానికి ఎత్తరం రూపొందించాలని తలపెట్టామని ఆయన చెప్పారు.

పథకాన్నికి కమిషన్ ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని, వస్తు రూపాల్లో సాయం అందించారని, దీన్ని సక్రమంగా వినియోగించే నిమిత్తం యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఐ.యం.యస్.రుణాల పంపిణీకై ఆదేశం

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 26

గుంటూరుజిల్లాలో రైతాంగానికి ఐ. యం. యస్. రుణాలు అవసరమైనంత మేరకు అందించాలనీ, ఎలాంటి నిర్బంధం లేకుండా విధించరాదనీ జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు పి. జగ్జీవన్. డి., వ్యవసాయశాఖల మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు నేటి సాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

దావల్ల, పేరంగిపురం ప్రాంతాల్లో రైతాంగానికి యిచ్చిన "క్లిప్పింగ్" మేరకు కూడా ఎరువులు, రుణాలు చెల్లించడంలేదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి చేసిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి పై విషయం వెల్లడించారు. ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టరుతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు అందచేసినట్లు మంత్రి చెప్పారు.

రు. 30 లక్షల ఖర్చుతో టి.టి.డి వె కమ్యూనిటీ హాలుల నిర్మాణం

విజయవాడ, డిసెంబరు 26

తుపాను, ఉప్పెనల బీభత్సానికి గురైన కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రు. 30 లక్షల ఖర్చుతో 30 కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టి. టి. డి.) నిర్ణయించిందని టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఏ. యస్. రాజగోపాలాచారి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ఒక్కొక్కటి రు. 1 లక్ష ఖర్చుతో గుంటూరుజిల్లాలో 15, కృష్ణాజిల్లాలో 15 హాళ్లను నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటిని హిందూ సమాజాలకు, భజనమందిరాలకు వినియోగించడం జరుగుతుందన్నారు.

వీటిని 2 అంతస్తులుగా నిర్మించడం జరుగుతుందని, వీటి నిర్మాణ నిర్వహణను ఖర్చు భరించాలని ఆ సంస్థకు తమ ఆయన తెలిపారు.

విజయవాడలో టి. టి. డి. సమాచార కేంద్రం

విజయవాడలో టి. టి. డి. దేవస్థానానికి చెందిన సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తలపెట్టామని శ్రీ రాజగోపాలాచారి చెప్పారు.

తుపాను, ఉప్పెనల్లో మరణించిన వారి కుటుంబాలకు సహాయం అందించడానికి ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పరచాలని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

గడచిన అక్టోబరు నెలలో 5 వేల ఎకరాలలో వ్యవసాయం తడిసిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని, ఇందులో 24 లోపు ఓటర్ల పున్నవారికి కిందట, సమాచార కార్యక్రమం సాగిస్తామని ప్రకటించారు.

హరిజనులు: యితర బలహీన వర్గాలకు ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నామని చెప్పారు.

ఏ సమయంలోనైనా ఎన్నికల నిర్వహణ

హైదరాబాద్‌లో ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 26

ముందు ప్రకటించిన నోటిఫికేషన్ తీరాలకుండా కూడా నూతనంగా అదిలాబాద్ నియోజకవర్గాన్ని చేర్చుతూ ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ రాష్ట్రంలో మరో నాలుగు నియోజకవర్గాలను షెడ్యూలు తెగలకు రిజర్వు చేశారు.

గతంలో ప్రకటించిన నోటిఫికేషన్‌పై అభ్యంతరాలను పిన్న తరువాత పోంపరం, ముదుగు, దేవరకొండ, అదిలాబాద్ నియోజకవర్గాలను షెడ్యూలు తెగల నియోజకవర్గాలుగా నిర్ధారించమని ప్రభుత్వ ఎన్నికల కమిషనర్ శ్రీ యస్. యల్. సిద్దార్ నేడిక్కడ ప్రకటించారు.

నేటి సాయంత్రం రాజ్‌భవన్‌లో శ్రీ సిద్దార్ పత్రిక ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ గతంలో అప్పంపేట షెడ్యూల్డు కులాల నియోజకవర్గాన్ని షెడ్యూలు తెగల నియోజకవర్గంగా, నాగర్‌కర్నూల్ జనరల్ నియోజకవర్గాన్ని షెడ్యూలు కులాల నియోజకవర్గంగా చూస్తూ నేప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా ఎన్నికలను ఎప్పుడు ప్రకటించినా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్‌లో సర్వ సన్నద్ధంగా వున్నామని తెలియ చేశారు. ఓటర్ల జాబితాలు పోలింగ్ బూత్‌ల నిర్ణయం యితర యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా వున్నదని చెప్పారు.

మార్చి ఎన్నికలంటారు ఆంధ్రప్రదేశ్‌లో 30 వేల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశాము. ఇప్పుడు అసెంబ్లీ 65 వేలకు పెరిగింది, ఓటర్ల ప్రయాణాన్ని తగ్గించడానికి 750అంతకుతక్కువగాకుండాఒక్కొక్క బూత్‌కుఓటర్ల సంఖ్యను నిర్ణయించిబూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు.

సవరించిన లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల సంఖ్య 435 లక్షలు.

ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 35 రోజుల్లో ఎన్నికలను నిర్వహించ వలసి వుంటుందని చెప్పారు. జనవరి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిర్వహణపై ప్రకటన వెలువడ గలదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఎన్నికల ప్రధానాధికారి వెల్లడించారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో జరిగిన ఉపఎన్నికలలో తారుమారు (రిగ్గింగ్) జరిగిందనే ఆరోపణపై శ్రీ సర్దార్ జవాబిస్తూ "అలాంటి అవకాశం లేదు. ఆరోపణలు కూడా అందలేదు" అని చెప్పారు.

రిగ్గింగ్ వదాన్ని నిర్వచించవలసిందిగా చేసిన విజ్ఞప్తికి తనకు తెలియదని ఎన్నికల ప్రధానాధికారి జవాబిచ్చారు.

తుపాన్ వల్ల దెబ్బతిన్న బందరు, దివి తాలూకాలలో జనవరి 24 లోపు ఓటర్ల పున్నర్లిస్టింపు, సమాచార కార్యక్రమం సాగిస్తామని ప్రకటించారు.

కేంద్రం సహాయం చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శ

శ్రీ కోళయ్య ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 26

తుపాను, ఉప్పెన బాధితులకు సహాయ కార్యక్రమాలలో లోపాలను గురించి కొందరంతా చెయ్యడం రాజకీయం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలోని వారు తాము చెయ్యవలసిన కార్యక్రమం చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారనీ శాసన మండలిలో కాంగ్రెసు సభ్యులు శ్రీ కోళయ్య ప్రసంగిస్తూ అన్నారు.

చర్చలో పాల్గొంటూ రాష్ట్ర కాయకష్టుల సహాయం చేస్తామంటే అన్నారు. 20వ లేదేన శ్రీ చరణ్‌సింగ్, రాజధాని నగరంలో మాట్లాడుతూ తుపాను బాధితులకు సాయపడుతూ ఒక మాట కూడా పలకలేదని శ్రీ కోళయ్య అనగానే, కాంగ్రెసు సభ్యులు "సిగ్గుసిగ్గు" అన్నారు.

తుపాను వల్ల దెబ్బతిన్న బియ్యం కొనుగోలుకు వీలుగా నాణ్యతా నిబంధనలు సడలించాలని, కేంద్రమంత్రి శ్రీ బర్నాలాకు తాను లేఖ వ్రాసినట్లు, దానికి ఆయన వద్ద నుండి కనీసం జవాబుకూడా రాలేదనీ అన్నారు. రైతాంగానికి బ్యాంకులు రుణాలు యివ్వడానికి వీలుగా బ్యాంకు నిబంధనలను సడలించాలని కోరగా, యిప్పటి వరకు ఏమీ జరగలేదని చెప్పారు. నవంబరు 29వ తేదీన తలపెట్టిన బంద్‌ను డిసెంబరు 8కి, ఆరుదరాత జనవరికి వాయిదా వేశారు. ఆ బంద్ ఉద్దేశాలు, ధ్యేయాలు, యీ తుపాను సందర్భంగా కూడా నెరవేర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారకి ఆయన జనతా పార్టీని విమర్శించారు.

సవరణ

26-12-77 విశాలాంధ్ర దినపత్రిక 3 వ పేజీలో చేసిన కార్యక్రమంలో సహాయం అన్న వార్తలోని 5 వ పేరాలో ఇవన్నీ కేవలం... అన్న వాక్యంలో "ఇవన్నీ" అన్నదాంట అసలు భాగం అని చదువుకోవాలి

శాసనమండలిలో గందరగోళం

హైదరాబాద్, డిసెంబరు 26

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో సదరన్ అంశం లేవతీసే విషయంలో జనతా, కాంగ్రెసు సభ్యుల మధ్య ఏర్పడిన వివాదం వల్ల 20 నిమిషాలపాటు గందరగోళం ఏర్పడింది. చైర్మన్ శ్రీనివాస్ వెంకటసుబ్బయ్య విధి గౌరవాన్ని పాటించి కూర్చోవలసిందిగానే ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం లేకపోయింది.

కేశలు పెట్టడం. మైర్‌లు పని చెయ్యక, ఎవరు ఎమిటెబుతున్నదీ వినిపించక పోవడం జరిగింది.

శ్రీ రామారావు ఒక అంశాన్ని లేవనెత్తేం దుకై చైర్మన్ అనుమతి కోరినంతో ఉభయ ప్రాయంకైంది. జీరోఅవర్ అందూ లేదని, తాను ఎవరినీ, ఎలాంటి లేవనెత్తడానికీ అనుమతించ లేనని చైర్మన్ చివరికి రూలింగ్ యివ్వగలంలో, సద్దుమణిగింది. అన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో జనతా కుమ్ములాట

శ్రీ చంద్రశేఖర్ ఆందోళన

కలకత్తా, డిసెంబర్ 26

హిమాచల్ ప్రదేశ్ జనతాపార్టీనాయకుల్ని సమస్యపై జనతాలు అంతోన కలిగిస్తున్నారని పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ అన్నారు.

చర్చలు జనవరి 1వ తేదీ రాలనందుకుగా ఆ రాష్ట్ర నాయకులను అడిగినందుకు కలకత్తా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రాజకీయ సమస్యను కాబినెట్ చేసి కట్టి తేల్చుకోవటంద్వారా రాజీనామా కాగలదని తెలిపారు.

రాష్ట్రపతి బొంబాయి రాక

బొంబాయి, డిసెంబరు 29

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి భార్య శ్రీమతి నీలం సంజీవరెడ్డి ప్రత్యేక విమానము "రాజహంస"లో నేడు ఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు.

మంత్రి హామీ ఉల్లంఘనకు ప్రతిపక్షాల నిరసన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 26

శాసనసభలో దర మంత్రి ఇచ్చిన హామీని కాలం చూర్చిడిపల్ల పాత్రగా వచ్చిన మంత్రి ఆ హామీని అమలు జరపక పోగా దిన్నంగా ప్రవర్తించడం వళను కింద వరదమేనని నేడిక్కడ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపాయి.

గుంటూరు తాలూకా కొప్పురావూరు గ్రామ పంచాయితీ సర్పంచ్‌పై నిధుల దుర్వినియోగం, పైళ్ళ తారుమారు తదితర తీవ్ర ఆరోపణం కారణంగా వదని నుండి రోలగుంటకానికి జిల్లా కలెక్టర్ తర్యలు చేపడుతున్నారని 21-6-77 శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు యం. నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ, టి. రామశిష్యులు చేసిన ఒక ప్రశ్నకు జవాబుగా నాటి పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ జలకలవు రక్షణదాస్) తెలిపారు. అనంతరం సర్పంచ్‌ను తొలగించడము కూడా జరిగింది.

ప్రభుత్వం తీసుకొన్న చర్యలపై సంతృప్తి యిచ్చే ప్రసక్తే లేదని మంత్రి పట్టికలించారు.

మంత్రివర్గంలో మార్పిడి ఫలితంగా ఏర్పడిన శాఖల మార్పిడిలో యిప్పుడు వంకాయతీరాజ్ శాఖను నూతన మంత్రి శ్రీ కొంకా నారపరెడ్డి నిర్వహిస్తున్నారు.

ఈ రోజు ప్రశ్నల ప్రశ్నోత్తరాలలో తిగి కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు చేములపల్లి శ్రీకృష్ణ, యం. నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ చేసిన ప్రశ్నకు జవాబుగా కొప్పురావూరు సర్పంచ్ పై ప్రభుత్వం రీసుకొన్న కొలంగింపు చర్యపై స్టేను మంజూరు చేసినట్లు మంత్రి శ్రీ నారపరెడ్డి చెప్పడంతో సభలో కొద్ది సేపు తీవ్ర వాగ్వివాదం చెలరేగింది.

ఉద్దేశపూర్వకంగా, రాజకీయ దురుద్దేశ్యంతో మంత్రి అవినీతికి పాల్పడిన సర్పంచ్‌ను రక్షించడానికి "స్టే" మంజూరు చేశారని కమ్యూనిస్టునాయకులు శ్రీ శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు.

సభను అగౌరవపరచేదిగా, సదాహక్కులకు భంగకరమైన రీతిలో ప్రభుత్వవర్గ వుల్లంఘన వివరణ జరిపించాలని జనతానేత నాయకులు శ్రీ అయ్యపురెడ్డి కోరారు.

మార్క్సిస్టుసభ్యులు శ్రీ ఓంకార్ కూడా తీవ్ర నిరసన తెలిపారు.

అసలు ఒక మంత్రి సభలో ఇచ్చిన హామీని శాఖ మార్పిడి జరిగినంత మాత్రాన వచ్చిన నూతనమంత్రి తిరగతోడటం లేదా విన్నంగా ప్రవర్తించడం సమంజసమైన చర్యేనా ఇది సభాహక్కులకు భంగకరమైంది. గతంలో ఇచ్చింది హామీ మాత్రమే కాదు. నిర్ధారించిన ఒక చర్య. ఈ విషయంపై స్పీకర్ రూలింగ్ ఇవ్వాలని కమ్యూనిస్టుసభ్యులు శ్రీవంకా సత్యనారాయణ శ్రీ మందపాటి నాగిరెడ్డి పట్టుబట్టారు.

సహకార మంత్రికి స్పీకర్ మందలింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 26

గుంటూరు జిల్లా పత్తిపాడు సహకార సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం తెప్పించడంలో ఆలస్యం చేసిన సహకార శాఖ మంత్రి బత్తిన సుబ్బారావును శాసనసభ స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో నేడు మందలించారు.

చాలా కాలం క్రితం పై ప్రశ్న అందజేయబడిందని, సమాధానాన్ని 24వ తేదీ వరకు తెప్పించకపోవటం దురదృష్ట కరమైన విషయమని శ్రీ దశరథరామిరెడ్డి వ్యాఖ్యానించారు.

రు. 2.83 లక్షలు దుర్వినియోగం కావడినట్లు 1976 డిసెంబరులో కనుగొనబడినని, ఆ సహకార సంఘానికి శ్రీ ఎన్. నాగేశ్వరరావు అధ్యక్షులని, మంత్రి శ్రీ బత్తినసుబ్బారావు శ్రీనిళ్ళంకరరావువెంకటరత్నం ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

నిధుల దుర్వినియోగ నేరారోపణపై శ్రీ నాగేశ్వరరావును పిండంపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవినుండి జిల్లా కలెక్టరు తొలగించిన మాట వాస్తవమేనని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

నిధుల దుర్వినియోగం అలోపణలు వెల్లడయిన వెంటనే అయన్ను అరెస్టు చేయడము కాని, రికార్డులను స్వాధీనం చేసుకొనటంగాని జరగకపోవటాన్ని శ్రీ దళారు వెంకటరత్నం విమర్శించారు. శ్రీ నాగేశ్వరరావు సర్పంచ్‌గా నిధులు దుర్వినియోగంచేసి, సహకారసంఘ అధ్యక్షుడయినప్పుడు, దానిలో నిధులు దుర్వినియోగంచేసినట్లు పరిశ్రమకు స్థానివారని అయన అన్నారు.

1976 లో జూన్‌లో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ పొందినట్లు మంత్రి సుబ్బారావు అంతకుముందు ధృవీకరించారు.

దబ్బుకు స్వాధీనం చేసుకొనేందుకు శ్రీప్రసుయిన సర్వకులీనుకోవాలని శ్రీయుతులు శ్రీరాములు, శ్రీ కృష్ణ, అయ్యపురెడ్డి, వంకా సత్యనారాయణ, శ్రీమతి తాళ్ళూరి రాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సదుచ్చేరిలో కాంగ్రెసుపార్టీ శ్రీమతి ఇందిరాగాంధీ పెనుకనే పున్నదని పి. సి. సి అధ్యక్షులు శ్రీ పణ్ణాలం ప్రకటనను బట్టగుట పుదుచ్చేరి కాంగ్రెసు నాయకులు ఇండిరాగాంధీ.

క్రీడారంగం

ఆగాఖాన్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో సెమీఫైనల్స్‌కు భారత్ చేరిక

ఢాకా, డిసెంబరు 26

ఢాకాలో జరుగుతున్న ఆగాఖాన్ గోల్డ్ కప్ ఫుట్‌బాల్ పోటీలో ఆరిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌జట్టు 6-0స్కోరుతో శ్రీలంక జట్టును ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

ఈరోజు విజయంతో గ్రూపు పోటీలో భారతజట్టుకు 6 పాయింట్లు లభించాయి. ఇప్పటికే మూడు జట్లపై గెలిచిన భారత్ మరో ఇద్దరిపై ఓడిపోయింది.

డురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌కు మోహన్ బాగన్

ఢిల్లీలో జరుగుతున్న డురాండ్ ఫుట్‌బాల్ పోటీలో కలకత్తాకు చెందిన మోహన్ బాగన్ 3-0 స్కోరుతో బెంగుళూరు పోలీస్‌ను ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఇండియా స్కూల్ బాయిస్ విజయం

లండన్‌లో జరిగే స్కూల్‌బాయిస్ క్రికెట్ ఫుట్‌బాల్ పోటీలో ఇండియన్ స్కూల్ బాయిస్ జట్టు 194 పరుగుల ఆధిక్యతతో ఇంగ్లాండు స్కూల్ బాయిస్‌ను ఓడించింది.

ఈ రోజు 218 పరుగులకు ఆలౌట్ అయింది అనంతరం దిగిన 270 నిమిషాలలో 285 పరుగులు చేయవలసిన ఇంగ్లాండ్ జట్టు 90 పరుగులకే ఆలౌట్ అయింది.

తుది స్కోరు వివరాలు

ఇండియా : 277; 218

ఇంగ్లాండు : 212; 90

భారజలం సరఫరా ఒప్పందంపై భారత్-సోవియట్ సంతకాలు

మాస్కో, డిసెంబరు 26

భారత అణు విద్యుత్ కేంద్రాలకు అవసరమైన భారజలం కొండవ ఇన్‌స్టాల్‌మెంట్ సరఫరా కాంట్రాక్టుపై భారత్ - సోవియట్ యూనియన్‌లు నేడు సంతకాలు చేశాయి.

మూడు సంవత్సరాల ఒప్పందంక్రింద గత సంవత్సరం తొలి ఇన్‌స్టాల్‌మెంట్ భార జలాన్ని నౌకల ద్వారా రవాణా చేసింది.

అంతర్జాతీయ అణు విద్యుత్ సంస్థ నిర్ణయించిన రక్షణ నియమాలకు గల పెట్టెలలోనే భారత్ సంతకంచేసిన తర్వాతనే అత్యంత రాలు తొలగిపోయాయి.

వర్తమాన ఒప్పందం క్రింద వచ్చేనెల సంవత్సరం సంవత్సరానికి ఇన్‌స్టాల్‌మెంట్లుపై, వర్షాలు జరిపి కొత్త కాంట్రాక్టు చేసుకుంటి.

1977 కాంట్రాక్టుపై భారత ప్రభుత్వ అణువిద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి సంతకం చేశారు.

అయితే సోవియట్ యూనియన్‌లో ఎంత మొత్తం భారజలాన్ని విక్రయించే విషయంపై తెచ్చుకోవడానికి అవకాశం కలిగించేది యింతవరకు తెలియదు.

ఒప్పందంలోని షరతులూర్తిసంతృప్తికరంగా వున్నాయని అధికారులు తెలియజేశారు.

గూడూరు పట్టణంలో నీటి సరఫరా మెరుగుకై పథకం

హైదరాబాద్, డిసెంబరు 26

నెల్లూరుజిల్లా గూడూరు పట్టణంలో నీటి సరఫరా విధానాన్ని మెరుగు పరచే పథకం చేపట్టడానికై త్వరలో టెండర్లను పిలుస్తామని పురపాలక శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

రు. 16.76 లక్షల వ్యయంతో చేపట్టే ఈ పథకానికి 1977-78 ఆర్థిక సంవత్సరంలో రు. 2.75 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

నగరంలో సినిమాలు

శ్రీనివాస	కిలాడి జోడీలు
సరస్వతి	ఒంగుతువాడ
రాజమహల్	మన్మథలీల
మారుతి	గూఢచారి 116
రేడియోమహల్	దేవుడులాగా దీవించండి
లీలామహల్	డే ఆఫ్ ది డాల్ఫిన్
నవరంగ్	హత్యాలీలా
కైలాష్	మంచి మిత్రులు
అన్నపూర్ణ	అర్మీయుడు
అప్సర	యుమగోళి
లక్ష్మి	మెరుపోరు
వినోద	ఉప్పెనలో మరిపించింది
విజయా	అమరదీపం
కనకదుర్గ	రాజనందిని

మధ్యాహ్నం గం: 11.30

కళ	బీరువా
మినర్వ	దాంపత్య దాసి
ఎంప్రెస్	హం టీసీ లడ్డు సహీ
కాంతి	అమెరికా

మధ్యాహ్నం గం: 12.00

	నారీ మరదాలు నారీ
కళ్యాణచక్రవర్తి	రాధాకృష్ణుడు పాత్ర(ఇంగ్లీషు)
రాధా	దేవతలారా దీవించండి
అలంకార్	భృగుయోగి
దుర్గాకామేశ్వరి	చరిత్ర హీనులు
వెంకటేశ్వర	ఎడారి హీనులు

పట్టణంలో

జ్యోతిమహల్	ఒంగుతువాడ
మోహన్‌దాస్	గూఢచారి 116
సుగ్గానుమహల్	చిల్లరకొట్టు చిట్టెమ్మ
రామకృష్ణ	సింహాచలక్షేత్రయాత్ర

గుణదల

గుడిగోపాలి	అవిభాజ్యులు

పోరంకి

శ్రీనివాస	మిన్నమ్మ

జాతీయసమితి

(1 వ పేజీ తరువాయి)

రాన్ని చెల్లించాలని పార్టీ కోరింది.

కనీసం ఎదుగని తనానువల్ల సంభవించిన అపాల నష్టానువల్ల జాతీయసమితి ప్రగాఢ విచారాన్ని వ్యక్తం చేసింది.

ఈ ఘోర విపత్తును ఎదుర్కొనడంలో ప్రజలు ప్రదర్శించిన మహత్తర ధైర్య, సాహసాలను హర్షోద్గర్షించింది.

నష్టపోయిన ప్రాంత ప్రజల అవసరాలను సాధించేందుకు సకల దేశభక్తిదుర శక్తులు ఐక్యంగా కృషి చేయాలని, పార్టీల ప్రయోజనాలకు ఇందులో అడ్డుగారాదని జాతీయ సమితి పేర్కొంది.

అర్స్ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

పనిన వార్త వచ్చిందని తెలిపారు.

పార్టీని తీర్చే మొదటి తర్యను శ్రీ బ్రహ్మానందరెడ్డియే చేపడుతున్నారని అన్నాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "మాదే నిజమైన కాంగ్రెసు. వారిదికాదు. నాకు మెజారిటీ లేదా అనేది లేదో నిరూపితమైనప్పుడే తేలుతుంది. రేపు ఢిల్లీ వెళ్ళే ముందు గవర్నరును కలుసుకుంటాను" అని అన్నాడు.

తన తర్వాత ఎత్తుగడ ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో నిర్ణయిస్తానని శ్రీ అర్స్ తన అనుయాయులైన యం. ఎల్. ఎం.ఎల్. ఏల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి చిన్నా చిన్నపైన కాంగ్రెసు అధ్యక్షునిగా మాత్రమే వుంటారని శ్రీ అర్స్ పేర్కొన్నారు.

రాజీనామాకు పాటిల్ డిమాండ్

పార్టీ నుండి సస్పెన్షన్ దృష్ట్యా ముఖ్యమంత్రి పదవికి శ్రీ అర్స్ రాజీనామా చేయాలని కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. హెచ్. పాటిల్ డిమాండ్ చేశారు.

అధిష్టానవర్గ చర్యపై వ్యాఖ్యానిస్తూ పై తీర్కంగానాని చట్టబద్ధంగా కాని ప్రస్తుత హోదాను శ్రీ అర్స్ పొందలేదని శ్రీపాటిల్ పేర్కొన్నారు.

శాసనసభలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకులైన శ్రీ సిద్దవీరప్ప శాశ్వతాధిక నాయకునిగా వ్యవహరిస్తారని తెలిపారు. కాంగ్రెసు సంస్థలో ఐక్యంగా వుండవలసిందిగా కోరుతూ రాష్ట్రమంత్రులకు లేఖలు రాస్తానని. యిప్పటికే కొంత మందితో యీ విషయమై మాట్లాడానని శ్రీ

దక్షిణాది జనతా వ్యూహంపై మూడు రాష్ట్రాల సమావేశం

కర్నాటక జనతా నాయకుడి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 26

వింధ్యపర్వతాలకు దక్షిణానగల కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర జనతా నాయకులు సమావేశమై సమిష్టి వ్యూహం రూపొందించాలని కర్నాటక జనతా నాయకులు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడిక్కడ సూచించారు.

ఈ మూడు రాష్ట్రాలలో జనతా పార్టీ అధికారంలోకి రావిలే స్వేచ్ఛ కోసం సాగిపోరాటం ముగియలేదు.

ప్రజల స్వేచ్ఛ ఇంకా సమిష్టి సమస్యేనన్నారు. నియంతృత్వ వ్యతిరేక పోరాటమే ఈ మూడు రాష్ట్రాలలో జనతా ఎన్నికల వినాదం కాగలదన్నారు.

కర్నాటకలో "ప్రభుత్వం అనేవి పని చేయటంలేదు గనక అక్కడి రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ ప్రధాని మొరార్జీ, హోం మంత్రి చరణ్‌సింగ్‌లకు తాము మెమొరాండం సమర్పించామని తెలిపారు. కర్నాటక ముఖ్యమంత్రి దేవరాజ అర్స్ ఢిల్లీలో ముఖ్య రాజకీయాల్లో తల మునకలై ఉంటారు. ఆయనమంత్రి వర్గ సహచరులు వచ్చే ఎన్నికల కోసం నిధుల సమీకరణలో పడ్డారని విమర్శించారు.

కర్నాటక కాంగ్రెస్‌లోని రెండు ముఠాలూ సొంతఇళ్ళను విస్తరించడంలో పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్రపతి పాలన విధించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందన్నారు.

సాగర్ కాల్వలకు విడుదలకాని నీరు

వినుకొండ, డిసెంబరు 26

సాగర్ కాల్వలకు డిసెంబరు 18 న నీరు విడుదల చేస్తానని ప్రభుత్వం ప్రకటించింది. కాని కుడి కాలువ క్రిందగల 14-వ డాక్లకు వరకు యింకా నీరు అందలేదు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆరోపణలు

(1 వ పేజీ తరువాయి)

సమయంలోను, తుపాన్ సమయంలోను ముఖ్యమంత్రి ఢిల్లీలో తమ పార్టీ వ్యవహారాలలో మునిగి వున్నారు. జిల్లా అధికారులు బాగా మంచిపేరిగా వ్యవహరించారు. కనుక యీ విషయంలో విస్పష్టీకరణ వివరణ జరిపించాలి అని శ్రీ అయ్యపురెడ్డి కోరారు.

ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో మాదక తమ రాజకీయ స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారని ఆయన ఆరోపించారు.

అవసరమైతే సహాయ కార్యక్రమాలను ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కాకుండా కేంద్ర సంస్థల ద్వారా నిర్వహించాలని సూచించారు.

తమిళనాడు ప్రభుత్వం మారిగా తడిసిన భూములను, మెట్టపేపన భూములను రాష్ట్ర ప్రభుత్వ అర్థంలో తిరిగి సాగుకు యోగ్యంగా మార్చాలన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రసంగిస్తూ కృష్ణ, గుంటూరు జిల్లాలలో మెట్ట ప్రాంతాలలో కిస్తు రెమిషన్ విస్తరింప చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకృతి విలయతాండవంలో మృతి చెందిన వారి మృతదేహాలు చుట్టుపక్కలందాలు పట్టకుండ తుడ్చ రాజకీయాలకు వినియోగించుకొందని, ప్రభుత్వాన్ని లేదికగా మాట్లాడక అందరూ కలసి పనిచేయాలని కోరారు.

శ్రీ జె. రంగదాసు (జనతా) ఈ విషయంలో దాగుడు మూతలుమాని రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు సమాన బాధ్యత వహించాలని రాష్ట్ర జనతా పార్టీ రు. 300 కోట్ల అర్థిక సహాయానికై శ్రీ మొరార్జీదేశాయ్‌ని అభ్యర్థించిందని అన్నారు.

శ్రీమతి జి. కమలాదేవి (కాం): తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు కూడా శిస్తు రెమిషన్ విస్తరింప చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ (జనతా): సహాయ కార్యక్రమాలలో అవినీతికి పాల్పడ్డ చిన్న ఉద్యోగులతోబాటు పెద్ద అధికారులను కూడా శిక్షించాలన్నారు.

శ్రీ చేకూరి కాశయ్య (జనతా): ఈ పరిస్థితి తీవ్రతను ప్రభుత్వం ఊహించ లేక పోయింది. కాని కుడి కాలువ క్రింద గల 14-వ డాక్లకు వరకు యింకా నీరు అందలేదు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

వినుకొండలో విద్యార్థి సమ్మె

వినుకొండ, డిసెంబరు 26

ఫీజులు రద్దు చేయాలనీ, పరీక్షలు వాయిదా వేయాలనీ, పేద విద్యార్థులకు పుస్తకాలు పంచాలని డిమాండ్ చేస్తూ ఇక్కడి కాలేజీలు, స్కూళ్ళ విద్యార్థులు దాదాపు 1,200 మంది నేడు సమ్మెలో పాల్గొన్నారు.

మద్రాసు, డిసెంబరు 26

సమ్మె చేస్తున్న మహారాష్ట్ర ఉద్యోగులు న్యాయసమ్మతమైన డిమాండ్లను అంగీకరించాలని తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగుల (ఎన్.జి.ఒ) యూనియన్, మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గణపేశ్వరం, పర్రచివర, దిండి, తలగడదీవి గ్రామాల గృహాల పునర్నిర్మాణం - కమ్యూనిస్టు వలంటీర్ల అగణిత సేవ

(విశాలాంధ్ర ప్రత్యేకవిలేకరి)

అది దివిసీమలో వో గ్రామం. పశువు విసిగి బురద కొనుతున్న త్రాడు వంటి కడలి కెరటాలు దాటున ఏకధాటిగా సంచేస్తూ ప్రజల జీవితాలతో పుట్టుకపు సయ్యాట లాడింది యీ గ్రామంలో కూడా

అ జల ప్రళయంలో ఘోరాఘోరంగా జీవన్మరణ పోరాటం సాగించి బయట పడిన వారు లెంకా అనాటి భీకర, భీతావహ పరిస్థితులను ఒక పీడ కలగా మరిచిపోలేక ఎక్కడి కక్కడే చైతన్య రహితులుగా దాదాపు జవసత్వంలేని బొమ్మలుగా మిగిలి వున్నా రక్కడ.

అయితే ఆస్తులను, అస్తులను కోల్పోయిన ఈ అభాగ్యుల జీవితాలను పునరుద్ధరించవలసి చేయడానికి, తిరిగి వారు చైతన్యవంతులనిన్ని పునరుద్ధరించు కోవడానికి కోడ్పడాలన్న సేవా తత్పరతతో కడప, అనంతపురం జిల్లాల వంటి దూర ప్రాంతాలతో సహా రాష్ట్రం నలుమూలలనుండి వచ్చిన కొందరువాలంటీర్లుఅగ్రాహారంలో సోదర ప్రజలకు నిలువనీడ కల్పించడానికి తక్కలా కొత్త తాటాకు ఇళ్ళను కట్టేస్తున్నారు. ఆ కొత్త రాత్రి ప్రకృతి విలయ తాండవానికి సాక్ష్యంగా నిలచిన శిథిలాలను తొలగిస్తూ, రోళ్లు దాగుచేస్తు, చెత్త చెదారం పోగుచేసి పారబోస్తు కొందరు, పెద్ద అనుభవం అలవాటు లేకపోయినా తాటాకు, దాదులు, వాసాలు లారీల నుండి దింగుతున్నారు. ఎవరివి వారి ఇళ్ళపట్టకు చేసేస్తున్నారు. ఒక విట్టాడి పాకలు, రెండు విట్టాళ్ళ పాకలు ఎంతో బాగా గట్టిగా వుండేలా నిర్మిస్తున్నారు. అది సాహస్థిక.

ఓ ఇంటిపక్క...వాలంటీర్లు వయస్సు మళ్ళిన ఓ ముదుసలికి చిన్న పాక వేసి పెడుతున్నారు. మధ్యాహ్నం రెండు గంటలయింది, నోరు ఎండిపోతున్న ఉత్సాహంతో సాయంత్రానికి మరో నాలుగు ఇళ్ళు కట్టాలన్న ఎట్టుదలతో అలాగే పనిచేస్తున్నారు.

వారి పనిస్థలపై దగదగా మెరుస్తున్న ఎర్రని బ్యాడ్జీలున్నాయి. కూలి మధ్యలో పూర్తయిన కొన్ని ఇళ్ళవద్ద ఎర్రని జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఆ ఎర్రజెండా వారికి మరింత ఉత్సాహాన్నిస్తోంది, విప్లవగీతాలు పాడుతూ హుషారుగా పని చేస్తున్నారు. వెంటనే ఆ అవ్వ, వలంటీర్లకు తాటాకులు అందించడం మానివేసి చిన్నకుండ తీసుకొని ఎక్కడికో వెళ్ళింది. మళ్ళీ దానినిండా మంచినీటితో తిరిగి వచ్చింది. "బాబూ మీకు అందాటు లేని పని. అయినా మా కోసం ఎక్కడెక్కడినుండో వచ్చి అహర్నిశలూ శ్రమిస్తున్నారు. మీ రుణం ఎలా తీర్చుకోగలం. కానిని మంచినీళ్ళు తాగి నోట తీపు కొండి నాయనా" అంటూ ఉప్పొంగింది. అది అప్యాయత.

అది నాగాయలంక పిక్నిక్ గణపేశ్వరం గ్రామం... ఆ వలంటీర్లు కష్టాల్లో వున్న తోటి మానవులను ఆదుకోవాలని తెలుగు దేశం నలుమూలల నుండి వచ్చిన కమ్యూనిస్టుపార్టీ యితర ప్రజా సంఘాల కార్యకర్తలు-బాధితులయిన తోటి వారికోసం ఈ బాధితుల సహాయ, పునరావాస కార్యక్రమాల మహా యజ్ఞంలో వజ్ర సంకల్పంతో దాదాపు వ్యళాని వాటికలా



పర్రచివరలో గృహాలు నిర్మిస్తున్న యువ కమ్యూనిస్టులు

ఆ గ్రామంలోనే గత 15 రోజులుగా శిబిరం ఏర్పాటు చేసుకుని పాల్గొంటున్నారు. రాత్రిం బగళ్ళు వారి మధ్యనే వుంటూ భీకరహాహా యిన అరగ్యుంతో కొంత మనో నిబ్బరాన్ని కలిగించగలిగారు. వారిని తిరిగి మెల్లి మెల్లగా చైతన్యవంతుల కార్యకలాపాలలో నిమగ్నులయ్యేలా చేస్తున్నారు.

తిరిగి చైతన్యమైన జీవితం వైపుకు....

ఇప్పుడు ఆ గ్రామంలో, ఇంట గ్రామంగా రానికి అనుకొని వున్న పర్ర చివరలో అనేక కొత్త ఇళ్ళు కన్పిస్తున్నాయి. నాటి భయానక స్మృతులను మెల్లి మెల్లగామర్చిపోయి గ్రామంలోమామూలువాతావరణం నెలకొంటోంది.

గణపేశ్వరంలోని ఈశిబిరాన్నికృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కాదుమూరి దేవసుందరరావులు నిర్వహించారు. శిబిరంలో 450 మందికిపైగా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం, విద్యార్థి, యువజన, మహిళా సమాఖ్యలు, కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని తుపానుబాధితుల పునరావాస పునర్నిర్మాణ కార్యక్రమాలలో శ్రమదానం చేశారు.

ఇందులో జిల్లా విద్యార్థి నాయకుడు శ్రీవాసిరెడ్డివెంకటేశ్వరరావు, శ్రీశేషయ్యల నాయకత్వాన బమ్మడిజిల్లా నుండి వచ్చిన 70 మంది, జిల్లా విద్యార్థి నాయకుడు శ్రీ యుందర్, మల్లిఖార్జున్‌ల నాయకత్వాన అనంతపురం నుండి వచ్చిన 25 మంది, మరి గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ వెంకట నారాయణ, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ హరినాథ్ నాయకత్వాన పశ్చిమ గోదావరి జిల్లానుండివచ్చిన40మంది, జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీసుబ్బరాయుడు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కిరాణి రెడ్డి నాయకత్వాన కడప జిల్లా నుండి వచ్చిన 60 మంది, జిల్లా యువజన నాయకుడు శ్రీ నాగార్జున నాయకత్వాన ప్రకాశం జిల్లానుండి వచ్చిన 36 మంది, కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జల్లి ఏసోబు నాయకత్వాన జగ్గయ్యపేట నుండి వచ్చిన 40 మంది వ్యవసాయ కార్మికులు, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. సుబ్బరాజు, పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ బాబూరావు నాయకత్వాన విజయవాడ నుండి వచ్చిన 140 మంది వున్నారు. ఈ 140 మందిలో నివసిత కల్గిన బి.టి.ఆర్ విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు.

ఈ శిబిరంలోని వలంటీర్లు గణపేశ్వరము, పర్రచివర, దిండి, తలగడదీవి గ్రామాలలో యివ్వటికే బాధితులకు 200 ఇళ్ళు నిర్మించి పెట్టారని శ్రీ కొల్లి నాగేశ్వరరావు చెప్పారు.

ప్రభుత్వం బాధితులకు అటాకు, వెదురు, లొంగుట నకాలములో అవసర మున్నంత మొత్తంలో సరఫరా చేసివున్నట్లయితే ఇంకా ఎక్కువ ఇళ్ళు నిర్మించడం సాధ్యపడివుండేదని, ఇళ్ళ నిర్మాణములో గ్రామస్తులు వాలంటీర్లతో ఎంతగానో సహకరిస్తున్నారని ఆయన చెప్పారు.

మరో ముఖ్యమైన విషయం — ఈ శిబిరంలో రాష్ట్ర పహిళా సమాఖ్య నాయకురాలు తండ్రి రాజకుమారి, నిర్మలలో సహా ఐదుగురు యువ మహిళలు కూడా శిబిరం ప్రారంభమైనప్పటి నుంచి పునరావాస కార్యక్రమాలు చేయూత నిస్తున్నారు.

రాష్ట్రంలోని వివిధ చోట్లనుండి కమ్యూనిస్టు పార్టీ, తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు వసూలుచేసిన ఎంనిత బియ్యం, బట్టలు, వంట సామాగ్రి తదితర వస్తువులను, స్వచ్ఛంద సేవా సంస్థలు వ్యక్తులు తీసుకు వచ్చే వస్తువులను కూడా కమ్యూనిస్టుపార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారు.

భవిష్యత్ తరాల వారి రక్షణకైనా ఏర్పాటు చేయాలి

జరిగిన సర్వనాశనం జరగనే జరిగింది. యిక ముందైనా మా పిల్లలు, మనుమలైనా మళ్ళీ ఎన్నడూ యీ లాంటి మృత్యుకెరటాల దారిన పడకుండా గట్టి ఏర్పాట్లు కూడా చేయించే ప్రభుత్వం చేయండి బాబూ అంటూ గ్రామస్తులు వాలంటీర్లను అడుగుతున్నారని తండ్రి రాజకుమారి ఈ విలేకరితో చెప్పారు.

అవనిగడ్డలో వున్న కమ్యూనిస్టు కార్యకర్తల సేవా సహాయక ప్రధానశిబిరం నుండి ఈ క్యాంపుకు కార్యకర్తలను పంపడంఇతర అవసరమైన అన్ని వస్తువులు సరఫరా కూడా జరుగుతోంది.

అవనిగడ్డ శిబిరాన్ని కేంద్రంగా పెట్టుకొని విజయవాడ జనతా హాస్పిటల్ డాక్టర్ వి. వి. ఎస్. రాజు రోజుకొకసారి గణపేశ్వరం వచ్చి గ్రామంలోని వారందరికీ వైద్య సహాయం అందజేస్తున్నారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తుపాను బాధితుల సహాయక కమిటీ కన్వీనర్ శ్రీ దాసరి నాగభూషణరావు, విశాలాంధ్ర వల్లి షింగ్‌హౌస్ సంపాదకులు శ్రీ పిటుకూరి బంగారామూర్తి ఈ నెల 23 వ తేదీన ఈ శిబిరాన్ని సందర్శించి అవసరమైన సేవ చేస్తున్న వలంటీర్లకు సన్మానించారు.

కళ్ళెదుటనే ఆప్తులను మృత్యుకక్షుకి బలికోసుకుంటుండే నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయి ప్రాణాలనుమాత్రం దక్కించుకున్న వారిని ఆదుకోవాల్సిన సమయంయింది. వారికి నిలువ నీడ కల్పించాలి, వాళ్ళకుటుంబాలు నింపాలి. వారి గుండెలనుండి అభయానక స్మృతులను తొలగించి తిరిగి వారిని మిమూలు మనుష్యులను చేయాల్సిన బాధ్యత అందరిపై వున్నది.

ఇందుకై సకాలంలో అనుకూల దీక్షతో హర్షాళతో క్రమిస్తున్న కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజాసంఘాల కార్యకర్తలు అభినందనీయులు.



గణపేశ్వరంలో కమ్యూనిస్టు వలంటీర్ల క్యాంపు

8.40 లక్షల టన్నుల సిమెంట్ దిగుమతి

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 26

దేశఅవసరాలను దృష్టిలోనిడుకొని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8.40 లక్షల టన్నుల సిమెంటును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విద్యుత్ కొరత కారణంగా దేశంలో సిమెంట్ ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతిన్నది. ప్రస్తుత సంవత్సరం మొత్తానికి 1.9 కోట్ల టన్నుల సిమెంట్ ఉత్పత్తి లక్ష్యంకాగా మొదటి పదినెలలలో రు. 1.59కోట్లటన్నుల సిమెంటుమాత్రమే ఉత్పత్తి అయినట్లుఅంచనా 1976 లో 1.83 కోట్ల టన్నుల సిమెంట్ ఉత్పత్తి అయింది.

ప్రస్తుతం దేశంలో సిమెంటు అవసరాలు 2.2 కోట్ల టన్నుల మేరకు వుంది.

గతంలో చేసుకున్న ఒప్పందాలు వుంటే మినహా ఈ సంవత్సరం సిమెంటు ఎగుమతిని ప్రభుత్వం ఇప్పటికే నిషేధించింది. వాస్తవానికి మే తరువాత సిమెంటు ఎగుమతికి సంబంధించి ఎలాంటి ఒప్పందాలు చేయలేదు. గత సంవత్సరం రూ.రు. 32.50 కోట్ల విలువగల 8.30 లక్షల టన్నుల సిమెంటును ఎగుమతిచేసింది. ప్రస్తుత సంవత్సరానికి రు. 17 కోట్ల విలువగల 4.38 లక్షల టన్నుల మేరకు సిమెంటు ఎగుమతిని పరిమితం చేయవచ్చు. ఇప్పటికే ఇందులో దాదాపు మొత్తం ఎగుమతి చేయబడింది. పాకిస్తాన్‌కు 50 వేల టన్నుల మాత్రమే ఎగుమతి చేయవలసి వుంది.

దేశంలో సిమెంటు ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టాలని సంకల్పించింది.

ఉత్తర కర్నాటకప్రాంతంలో అక్కడి చిట్టెము, సున్నపురాయిలు ఇతర తరాలను ఉపయోగించే నిమిత్తం సిమెంట్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయటం, స్వల్పంగా వున్న సున్నపురాయి వనరులను వినియోగించుకునేందుకు మిని సిమెంట్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం, ప్రస్తుత కర్మాగారాల విస్తరణను త్వరితం చేయడం తదితర చర్యలు ముఖ్యమైనవి. (ఆ. వి. వి.)

పత్రికా స్వాతంత్ర్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు

సంపాదకుల మహాసభలో ప్రధాని శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 26

ప్రత్యక్షంగా లేక పరోక్షంగా లేక వ్యక్తిగతంగాలేక మరోరూపంలోనైనా ప్రభుత్వం పత్రికా స్వాతంత్ర్యంలో జోక్యం చేసుకోబోదని ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ నేడు ప్రకటించారు.

అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల 24 వ వార్షికమహాసభలను ప్రారంభిస్తూ శ్రీ దేశాయ్, స్వేచ్ఛపై ఎలువంటి దాడికయినా లొంగని వారి పైర్యమే పత్రికా స్వేచ్ఛకు నిజమయిన హామీలని అన్నారు.

స్వేచ్ఛను, పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించే ఒత్తిళ్ళను ప్రతిఘటించడానికి తగినంత బలంగా ప్రజలు లేకపోతే వారిని బలవంతులుగా చెయ్యాలని, తద్వారా, వారి స్వేచ్ఛల్లో ఎవరూ జోక్యం చేసుకోకుండా చేయటం సార్వభౌమత్వంగల శ్రీ దేశాయ్ అన్నారు. పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమైనదని అన్నారు.

బయట ఒత్తిళ్ళకు వ్యక్తి, అతని కృత నిశ్చయం ఒక్కటే స్వేచ్ఛను పరిరక్షణలో గొప్ప హామీగా వుంటుంది. మన అనుభవం నుండి నేర్చుకున్నది యిదే అని ఆయన అన్నారు.

పత్రికలు ప్రజలను విద్యావంతులను చేయడమేగాక వాస్తవాలపై ఆధారపడిన రచనల ద్వారా ప్రజాభిప్రాయాన్ని కూడా జాగృత పరుస్తూ సూచనాని, వ్యక్తిగత ద్వేషాలు పత్రికా రచనలో చోటు చేసుకునేందుకు అనుమతించరాదని ప్రధాని చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయ్ ఈ సందర్భంగా వార్తా పత్రికలు, వార్తా సంస్థల స్వేచ్ఛను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ దృష్టిపై ఆధార పడకుండా వుండినప్పుడే అవి స్వేచ్ఛగా వుండగలుగుతాయని, వ్యాపార ప్రకటనలనేవి మిచ్చుర్తిగయిపోకుండేటట్లు అరమరికలు లేకుండా అన్నారు.

పత్రికా స్వేచ్ఛకు ప్రభుత్వం ఇతరత్రా ప్రాధాన్యత ఇస్తుందని. అందువల్ల పత్రికలు స్వేచ్ఛగా పనిచేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని, భవిష్యత్‌లో కూడ అటువంటి దాడి వుండ లేదన్నారు.

"ఎమర్జెన్సీ ఒకరకంగా దేశానికి బాగా మంచిచేసింది. ప్రజాస్వామ్యం పట్ల మన కళ్ళు తెరిపించింది. ఈ గుణపాఠం మనకు చేయి కలుగ జేస్తుంది. దీన్ని మనం నేర్చుకోవాలి" అని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఏ పరిస్థితిలోనూ ఎవరికీ లొంగిపోమని ఈ సంపాదకుల సంస్థ నిరూపించుకోవాలని అన్నారు. గతంలో లాగ పైనుండి ఒత్తిళ్ళు రావొచ్చు. ఒకని వ్యక్తిగత బలహీనతలో దీ న్ని సమర్థించుకోరాదు. సంపాదకుల సంస్థ బయ్యంగా పనిచేయాలి అని శ్రీదేశాయ్ చెప్పారు.

హిందుస్థాన్ టైమ్స్ సంపాదకుడు, ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ హెచ్. కార్లకర్ స్వాగతం పలుకుతూ, ఎమర్జెన్సీ తర్వాత ఏ ఐ ఎన్ ఇ సి ఆమోదం పొందుతున్న తొలి మహాసభ ఇదేనని తెలిపారు.

ఇందిర వర్గంపై చర్యలకు కె. హెచ్. పాటిల్ విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 26

ఢిల్లీలో జనవరి 1,2 తేదీల్లో జాతీయ సదస్సు ఏర్పరుస్తున్న వారిపై క్రమశిక్షణా చర్యలుతీసుకోవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. హెచ్. పాటిల్ నేడు విజ్ఞప్తి చేశారు.

వారిని క్రమశిక్షణలోపెట్టడానికి నిబంధనలు పేరుకు తనకు గల అధికారాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు ఎందుకు వినియోగించలేదో అర్థం కావటం లేదు" అని విలేకరులతో ఆయన అన్నారు.

పార్టీ పునరుజ్జీవం పేరిట సదస్సుఏర్పరిచే వారిని బండించారు. "ఇది పార్టీకే గానీ, దీనిలో జోక్యం గల వ్యక్తులు చాల నష్టం చేస్తుంది" ముఖ్యంగా రానున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసు వారంతా సమైక్యంగా నిలవాల్సిన తరుణమిదేనని శ్రీ పాటిల్ చెప్పారు.

కర్ణాటక పి.సి.సి జనరల్ బాడీ సదస్సు అత్యంత అల్పంగా కనపడినది, నిబంధనల పరిధి విరుద్ధమైనదని ముఖ్యమంత్రి శ్రీ అర్స్ చేసిన విమర్శనను ప్రస్తావించారు. పి.సి.సి జనరల్‌బాడీ సమావేశం జరపాలని గత ఆగస్టు 13 న జరిగిన పి.సి.సి. కార్యవర్గం నిర్ణయించింది. ఈ సదస్సు ఏర్పాటు పార్టీ నిబంధనలకి అనుగుణంగానే జరిగిందన్నారు.

శ్రీ అర్స్ తన కార్యకర్తలను సమావేశానికి హాజరు పరచగలరనే ఆశాభావం ప్రకటించారు.

సెప్టెంబర్ 9 న రిక్విజిషన్‌పై 195 మంది పి. సి. సి, సభ్యులు సంతకాలు చేశారన్న శ్రీ అర్స్ ప్రకటనకు వాటిల్ ఆగ్రహంతో సమాధానమిచ్చారు." రిక్విజిషన్‌పై 141 మంది మాత్రం సంతకాలు చేశారు. వీరిలో అత్యధికులు వామిసెట్ చేయబడిన వారే. ఓటింగ్ హక్కు వీరికి లేదు. ఇంకా అనేకమందిని దొంగసంతకాలూ, బలవంతపు సంతకాలూ ఉన్నాయి" అన్నారు.

పార్టీలో అప్రజాస్వామికులైన ఉదాంతాల నివారణకు ఈ విషయమై దర్యాప్తుకై ఉత్తర్వు చేయలేదన్నారు.

ఈనెల 30వ మాండ్యాలో జరిగే పి.సి.సి జనరల్ బాడీలో శ్రీ అర్స్ తన మెజారిటీని రుజువు చేసుకోవచ్చునని ఆయన సవాల్ చేశారు. గుర్లాజ అర్స్ ప్రకటన చూడగా మాండ్యాలో సమావేశానికి ముందు కార్యవర్గం ఏర్పరుస్తున్నారు. అక్కడ కూడా ఆయన బలం ప్రదర్శించవచ్చునని చెప్తున్నాను అన్నారు.

పార్టీలో జానే ముఠాకు చెందిన వాడిని కాదన్నారు. "ఒకసూత్రానికి కట్టుబడి సమస్యకు లక్ష్యే వారిని ముఠా అని పిలవలేం" అన్నారు.

కాంగ్రెస్ నిర్మాణం గాని, లేజిస్లేచర్ విభాగం గాని ఏ ఒక్క వ్యక్తికీ గుత్త కాకూడదని చెప్పారు. పార్టీ ప్రయోజనాల రక్షణలో విఫలమై, స్వార్థంతో వ్యవహరిస్తున్న వారికి పార్టీలో స్థానం లేదన్నారు.

అరిస్టాంపరంపై అర్స్ సరోక్ష విమర్శను ప్రస్తావిస్తూ అర్స్‌ను పార్టీ నుండి బహిష్కరించాలని పి. సి. సి. చేసిన నిర్ణయం అధిష్ఠాన వర్గం ముందుంచాన్నారు.

సి. డి. మొత్తం చెల్లింపునకై గుంటూరులో ఎస్.జి.ఓ.ల ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబర్ 26

నిర్బంధ పొదుపు పథకం (సి.డి.ఎస్.) క్రింద ఉద్యోగులకు రావలసివున్న పాత, కొత్త మొత్తాలను వడ్డీతో సహా వెంటనే సగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా సర్వజన ఎస్ జి. ఓ సంఘం ఆధ్వర్యాన నేటి ఉదయం జిల్లా ట్రెజరీ ఆఫీసర్ కార్యాలయం ముందు విశాల ప్రదర్శన జరిగింది.

అనంతరం జిల్లా కలెక్టర్‌కు రుణపడివుని తుపాను బాధిత ప్రాంతాలయిన కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వోద్యోగులకు సి. డి. మొత్తం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుప్రకారం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు బకాయి సి. డి. చెల్లించాలని వినతి పత్రం సమర్పించారు. వెంటనే తగు చర్య తీసుకుంటానని కలెక్టర్ వారికి హామీయిచ్చారు.

తుపానుకు దెబ్బతిన్న కృష్ణా, గుంటూరు ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వోద్యోగులకు రావలసివున్న మొత్తం సి. డి. ని చెల్లించాలని 30-11-77 న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు చేసింది. రీజనల్ ప్రావిడెంట్ కమిషనర్ 6.12.77 న ఆ మొత్తం చెల్లించవలసి ఉత్తర్వు చేశారు. అయితే గుంటూరు జిల్లా ట్రెజరీ ఆఫీసు క్రొత్త ఎస్కాండ్ బిల్లులు వాపస్ చేయటంలేదు. ఇందుకు నిరసన తెలుపుతూ యస్. జి. ఓలు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనకు నల్లగొండ జిల్లా ఆఫీసర్స్ సంఘ నాయకులు శ్రీ జి. వి. రమణయ్య, శ్రీ వి. సాంబిరెడ్డి, శ్రీ కె. ఆకయ్య, శ్రీ పి. విశ్వనాథరావు నాయకత్వం వహించారు.

నెల్లక్రితం అదృశ్యమైన యువతి ప్రత్యక్షం

బొంబాయి, డిసెంబర్ 26

నెలరోజుల క్రితం యిక్కడి జె. జె. ప్రభుత్వ ఆస్పత్రినుండి కనిపించకుండా పోయిన ఒక యువతిని నిన్న బొంబాయి పరిసరాల్లోని నాలవనిలో కనుగొన్నారు.

ముగ్గురు వైద్య విద్యార్థులు ఆ పెను మానభంగం చేసినట్లు చెప్పుకుపోతున్నది ఆ తర్వాత ఆమె అదృశ్యమయిపోయింది. ఆమె అచూకీ తెలిసినవారికి రు. 5 వేలు బహుమతి యివ్వడం జరుగుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఒక స్థానికుడు అందజేసిన సమాచారం ఆధారంగా పోలీసులున్న నాలవనిలోని ఒక గుడిసెలో ఆ యువతిని కనుగొన్నారు. అక్కడి కనిపించిన వివరాల వల్ల ఆ యువతి చెప్పినట్లు తెలుస్తుంది.

ఆమె నిర్మానుష్యంగా వుండే తెలుసుకోలేక పోయారని స్థానిక ఎత్తికలు, ప్రజలు చేస్తున్న విమర్శలవల్ల కైరిమ్రాంతి చాలు రాష్ట్రప్రభుత్వం, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో బాగా అసమ కోసం గలింపు జరిపారు.

ఆమెను ప్రశ్నించేందుకు పోలీసులు రేపు వచ్చారు. ఈ రేపు సంచలనం అత్యాచారానికి గురయిన ముగురూ వైద్య విద్యార్థులను తెలుపుతూ యువతి చేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ నుండి వైదొలగిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎస్. బి. వాసనీ నేడిక్కడ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌ని కలుసుకున్నారు.

కాన్పూరు కాటన్ మిల్స్‌కు పేరుకున్న బకాయిలు

న్యూఢిల్లీ, డిసెంబరు 26

కాన్పూర్ నగరానికి కాటన్ మిల్స్ యాజమాన్యం త్రాగునీటి బిల్లులు, పన్నులు చెల్లించడంలేదు. అగస్టు నుండి నవంబరు వరకూ ఆ కంపెనీ బకాయిలు రు. 18.1 లక్షలు చేరుకున్నాయని ప్రభుత్వ లాంఛనాలక అందజేశారు తెలిపింది.

ఇటీవల ఈ మిల్స్ వద్ద పోలీసుకాల్పులు జరిగినప్పుడు 11 మంది కార్మికులు, ఇద్దరు అధికారులూ మరణించారు.

సు. 18 లక్షల బకాయి కాక 1970 మే 1976 జూలై మధ్య చెల్లింపులలో జాప్యం వల్ల రు. 11.53 లక్షల అదనపు కూడా ఈ కంపెనీ చెల్లించాల్సివుంది. దీని పరిష్కార పనియానికి సంబంధించి ఉత్తరప్రదేశ్ ర

వరంగల్ ఆర్.టి.సి. డిపో కార్మికుల సమ్మె పోరాటం పరిష్కారం

వరంగల్, డిసెంబరు 26

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి వరంగల్ డిపో కార్మికుల సమస్యలపై విజ్ఞప్తులు, సంప్రదింపుల ఎన్ని జరిగినా ఎట్టేంటికోలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన కార్మికులు సమ్మెకు దిగారు. విషయం సారాంశం.

ఈ నెల 13వ మెకానిక్ షెడ్‌లో సమ్మె ప్రారంభమైంది. అప్పటికే అధికారులు పట్టించుకోనకపోగా, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులను కనీసం కొట్టడంతో 14వ వరంగల్ డిపో బస్సులన్నీ బంద్ చేసి కార్మికులంతా సమ్మె చేశారు.

దాంతో ఆర్.టి.సి. స్థానిక అధికారులు, పోలీసులు కలసి, శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మిక నాయకులు శ్రీ చక్రపాణి (బ్రాంచి చైర్మన్, శ్రీ ఎ ఆర్ కాస్ (డిపో కార్యదర్శి)లను అరెస్టుచేసి ఆర్ టి సి జీపులోనే తీసుకవెళ్లారు. అయినా సమ్మె కొనసాగింది.

ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర నాయకులు బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎం ఎ ఖాదిరు తదితరులు సంప్రదింపులు జరిపి ఒక ఎగ్రిమెంటుకి అంగీకరించిన అనంతరం సమ్మె విరమించబడింది. కార్మికులకు కష్టనష్టాలకు గురిచేస్తున్న ఇంచార్జ్ వైఖరుల, ఎస్ టి ఐ, ఎ ఎం ఎస్ లను బదిలీ చేయడానికి అనుష్ఠానంగా వున్న సమస్యలను పరిష్కరించడానికి అధికార్లు ఒప్పందానికి వచ్చారు.

సమ్మె సందర్భంగానూ అంతకుముందు ఆ ఎన్నికల మద్దతు యూనియన్ తరపట్టిన నాయకులు పరిష్కరించ వల్సిన సమస్యలను కార్మికులు నానినివ్వక ఐక్యంగా నిలబడ్డారు.

చారు డిపోల ద్వారా చౌకగా బియ్యం సరఫరా

చీరాల పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ డిమాండ్

చీరాల, డిసెంబరు 26

చీరాల పట్టణంలో ప్రతి వార్డులు ఒక చౌకడిపో పెట్టింది చౌక ధరకు బియ్యాలు అమ్మాలని చీరాల జిల్లా కలెక్టరును కోరుతూ పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానించింది.

శ్రీ ముప్పాళ్ల వెంకయ్య అధ్యక్షతన యీ నెల 21 న యీ మహాసభ జరిగింది. మొదటగా శ్రీ ముప్పాళ్ల వెంకయ్య అమరజీవి నాలుగు పేరుకలేశారు.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు రాష్ట్ర చేనేతసంఘ నాయకులు శ్రీ కట్టా గౌరీనాథం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు - పార్టీ విధానము గురించి వివరించారు.

అనంతరం శ్రీ బొనిగల అబ్రహాం కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఆ తర్వాత శ్రీ తన్నంగెడ్డి లక్ష్మయ్య కార్యదర్శిగా శ్రీ పెద్ది వీరయ్య సహాయ కార్యదర్శిగా మరో 11 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మెగ్నీషియం ప్రాజెక్టు అమ్మకానికి ప్రైవేట్ కంపెనీతో మంతనాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

తెమ్పడ్‌పూర్‌లోని నేషనల్ మెటలర్జికల్ లేబొరేటరీ (ఎన్.యం.ఎల్)ని ఒక ప్రైవేటు కంపెనీకి అమ్మేందుకు సి. యస్. ఐ. ఆర్. కంపెనీ మంతనాలు సాగిస్తోంది.

మెగ్నీషియమను కీలక పదార్థంగా పరిగణిస్తారు. కానీ ఈ అమ్మకం వ్యవహారంలో రక్షణ మంత్రిత్వ శాఖను సంప్రదించినట్లు లేదు. సరిగా ఇదే కారణంతో ఆ లేబొరేటరీనే 1924లో ఇండియన్ అల్యూమినియం కంపెనీకి అమ్మాలన్న విరిసి వేశారు. ఇప్పుడు మరో అల్యూమినియం కంపెనీకి ఈ పాన్పు దొరుకుతోంది. ప్రైగా దానికి బ్యాంకు రుణాలిస్తున్నారు. యిలాంటి వ్యవహారాలలో జనతా ప్రభుత్వ ప్రవర్తన వింతగా ఉంది.

మెగ్నీషియం కర్మాగారానికి తక్కువని నష్టాలు ఉంటే. ఈ ప్రాజెక్టు సాంకేతిక నైపుణ్యాన్ని తెమ్పడ్‌పూర్ ఎన్.ఎం.ఎల్. రూపొందించింది. అనేకగుణ కొనుగోలు దార్లకు ఈ సాంకేతిక నైపుణ్యాన్నిఅప్పించాలని ప్రయత్నించింది. కానీ మెగ్నీషియం కీలక ఉత్పత్తిగనక అలాంటి అమ్మకానికి ప్రభుత్వం అనాడు అనుమతించలేదు. ఏటా 200 టన్నుల మెగ్నీషియంను వాణిజ్య ప్రాతిపదికపై ఉత్పత్తిచేసే పథకంపై పనిని 1966 లో ఎన్. ఎం. ఎల్. మొదలు పెట్టింది. 1972 నవంబర్ 26 నాటి తుక్కుమంత్రి దాన్ని ప్రారంభించి దేశానికి అంకితము చేశారు.

అనుకుంటే ఈ కర్మాగారానికి అవకతవకలు యాజమాన్యం, అస్థిర పారిశ్రామిక సంబంధాలు ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తులు సి యస్.ఐ ఆర్.కు వర్తించబోవు. కానీ అవే ఉత్పత్తులను వర్తింప జేయడానికి యత్నించి అంతా గందరగోళం చేయటంలో పరిశ్రమ మూలపడింది ఉత్పత్తివ్యయం పెరిగింది.

ఇంతవరకూ సి.యస్.ఐ ఆర్. ఆ కర్మాగారంపై రు. 3 5 కోట్లు ఖర్చుపెట్టగా రు. 45 లక్షల విలువగల మెగ్నీషియం మాత్రమే ఉత్పత్తి అయింది.

దీన్ని ఇండియన్ అల్యూమినియం కంపెనికి అమ్మేయాలని 1974లో నిర్ణయించాడు. ఆ తరువాతే మెగ్నీషియం ప్రాజెక్టు డైరెక్టర్లబోర్డులో ఇండియన్ అల్యూమినియంకు చెందిన సీనియర్ ఆఫీసర్ ఉన్నారు. మూలపడిన పరిశ్రమకోసం అల్యూమినియం కంపెనీ ఎందుకు జాపత్రయపడాలి? అన్నది అంతుబట్టకుండానే మిగిలిపోయింది. ఏమైనా కీలకమైన ఉత్పత్తిని అమ్మరాదన్న కారణంతో ఆ కొనుగోలు వ్యవహారం రద్దయింది.

కంపెనీలో ఏకీ వికలాంగం ఉన్నదనీ దీన్ని సరిగా నడిపించాలనీ కార్మికులు డిమాండ్ చేశారు. ప్రభుత్వపరిశ్రమ అయిన వారల్ అల్యూమినియం కంపెనీకి దీని ఎగ్రిమెంటు అప్పగించాలని. 1977 మార్చిమండి ఆగస్టు వరకూ అనువైనవాడు ఈ కంపెనీ ఎక్కడ మెగ్నీషియం కర్మాగారం తక్కువగా ఎవి కొన్నుందని తేలింది. నిజానికి ఉత్పత్తి వ్యయం రు. 240 నుండి రు 50 కి తగ్గింది.

అయినాసరే కారక్ అల్యూమినియం కంపెనీనా, మెగ్నీషియం వాడే మరే ఇతర సంస్థలకూ గాని దీన్ని స్వాధీనం జేసుకోవడానికిముందుకు రాలేదు. ఇప్పుడు మళ్ళీ దీన్ని ప్రైవేట్ కంపెనీకి అమ్మేందుకు రహస్యమంతనాలు సాగిస్తున్నారు.

ఇందులో మన కర్మాగారాన్ని ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నాయి. ఈ కర్మాగారాన్ని పరిశీలించకో వాలని సి. ఎస్. ఐ. ఆర్. ఎందుకు మాస్తోంది? ఎంతో విదేశీ మారకం ఖర్చుపెట్టిన తర్వాత సరిగా వాణిజ్య ప్రాతిపదికగా సమర్థవంతంగా దీన్ని నిర్వహించడానికి అభ్యంతరమేమిటి? సి. ఎస్. ఐ ఆర్ యీరంగాన్ని మళ్ళీ ప్రభుత్వం ఇటీవలనే ప్రకటించింది అలాంటప్పుడు ఈ కర్మాగారం రక్షణశాఖ కిందకో, ఉక్కుశాఖ కిందికో వెళ్ళలేదెందుకని? కనీసం వీటికి చెందిన ప్రముఖులంగ పరిశ్రమలైనా ఇవ్వరేం?

(సి. ఎస్. పి)

సైనిక దళాలకు కూడా మద్యనిషేధం

ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 26

సైనిక దళాలకు కూడా మద్యనిషేధాన్ని అంగీకరించేటట్లు ప్రోత్సహించడం సాధ్యపడుతుందనే అభిప్రాయాన్ని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తగ్గిస్తున్నారు.

నిన్న గవర్నర్ల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఇందుకు ముందుగా కీలకస్థానాల్లో పనిచేస్తున్నవారు దీనిని ప్రారంభించాలనిఅన్నారు.

ప్రభుత్వ గృహాలల్లోను, విందుల్లోను, ప్రభుత్వ సమావేశాల్లోను మద్యం సరఫరాలో చేయడం జరగదని, అధికారులను కూడా త్యాగరు మానుకోమని కోరాలని, ఇదిఅన్ని రాష్ట్రాల్లోనూ జరగాలని ప్రధాని అన్నారు.

కర్ణాటక గవర్నర్ జోక్యం చేసుకొని "సైనికుల మాటేమిటి?" అని ప్రశ్నించారు.

"నేను వారికి చెప్పాను. వారు ఈ ప్రకారం నడుచుకోవడానికి హామీ ఇచ్చారు. ఇప్పటికి కూడా సైనికులు 50 శాతం పైగా అధికారులు మద్యాన్ని ముట్టడం లేదు" అని శ్రీ మొరార్జీ సమాధానం యిచ్చారు.

పోతనాపల్లి వద్ద బస్సు బోల్తా

కృష్ణాజిల్లా, డిసెంబరు 26

విజయవాడ నుండి ఎన్. కొత్తపేటకు వెళ్ళుతున్న ప్రైవేటు బస్సు తేదీ 24 వ తేదీ వాయుంత్రం కృష్ణాజిల్లా కోటకు 4కిలోమీటర్ల దూరాన పోతనాపల్లి వద్ద బోల్తా పడింది.

అయితే ప్రయాణీకులకు స్వల్పగాయాలు మాత్రమే తగిలాయి.

పత్రికా స్వాతంత్ర్యంపై ప్రధాని ప్రకటనకు హర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 26

పత్రికా స్వాతంత్ర్యంపై ఇటీవల ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన ప్రకటనపట్ల ఆనందం చిన్న, మధ్య తరహా వార్తా పత్రికల అసోసియేషన్ హర్షం ప్రకటిస్తూ, పత్రికా స్వాతంత్ర్య పరిరక్షణకు నిష్పాక్షికమైన ఒక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించింది.

అసోసియేషన్ స్థాయి సంఘం, జనరల్ బాడీ సంయుక్త సమావేశం ఒక తీర్మానంలో పత్రికల వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం కల్పించుకోదని ప్రధాని ఇచ్చిన హామీకి హర్షం తెలుపుతూ, పరిస్థితిపై నిఘా వుంచి పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుటకు ఏదో ఒక విధానము, యంత్రాంగం ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు.

ఏర్పాటు చేయబోతే నిష్పాక్షిక యంత్రాంగం ఎదుర్కొనానికి, పత్రికలకు మధ్య వచ్చే వివాదాలను పరిష్కరించడానికి వినియోగించాలని, ఆ పద్ధతి నిష్పాక్షికం అందరూ అంగీకరించే విధంగా వుండాలని తీర్మానంలో కోరింది.

ఈ సంయుక్త సమావేశానికి శ్రీ ప్రేమ్ భండ్ వర్మ అధ్యక్షత వహించారు.

మరో తీర్మానంలో గుంటూరులో ప్రభుత్వం ప్రకటించిన అడ్వర్‌టైజ్‌మెంట్ విధానంపట్ల సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

ఈ విధానం వలన చిన్న, మధ్య తరహా వార్తా పత్రికలకు న్యాయ సమ్మతంగానిది, హానికరమైనది, ప్రయోజనాలకు విరుద్ధమైనదని ఆ తీర్మానం తెలియచేసింది.

ఆ విధానంలో వున్న శిక్షార్హమైన నిబంధనలకు సమావేశం తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అందువలన రాజకీయ నాయకులు అధికారులు పెట్టారని, వారి ఇష్టాఇష్టాలకు పీఠగా పత్రికలను వత్తిడి చేసే అవకాశం వుందని సమావేశం భయాన్ని వ్యక్తం చేసింది.

"ఈ ఆయుధం మీసొత్తన్నా తక్కువేమీ కాదనీ ఆ నిబంధనను అడ్వర్‌టైజ్ విధానం నుండి తొలగించాలని కోరింది.

దినపత్రికలకు మాత్రమే కోట్ల నోటీసు అమలు జారీ చేయాలని న్యాయవ్యవస్థపైవున్న అంశాలను తొలగించాలని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికలు, వారపత్రికలు, పీరియాడికల్స్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించుటకు పోస్టాఫీసు గైడ్‌లను సవరించాలని కూడా సమావేశం కోరింది.

మృతిచెందిన వారిపై జరిగిన తక్కెళ్లింపుకు పూనుకొనడాన్ని నేరపరమైందిగా నిర్ణయించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

దేశంలోనే గాకుండా విదేశాల్లోను గొప్ప పత్రికలు మృతిచెందిన వారిపై తీవ్ర ఆలోచనలు కొంత కాలం క్రింటట పూర్తయిందని తెలియ చేసింది.

ఈ సమావేశాలలో కొంతమంది దాదాపు తలిగిన వ్యక్తులున్నారని, వారు ఆయా క్రమముల పరిస్థితుల నమోదుకుగా ఎనిమిదేళ్ళుగా అంగీకరించి పనిచేస్తున్నారని తీర్మానంలో తెలియచేసింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ప్రేమ్‌చంద్ ప్రసంగిస్తూ దేశంలో మొత్తం వార్తాపత్రికల్లో 80 శాతం సర్క్యులేషన్ వున్న చిన్న, మధ్యతరహా వార్తాపత్రికలకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు స్థలం, యంత్రాలు, ఇతర ఉపకరణాలు రాయితీ రేట్లకు కల్పించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశుసంపర్కక శాఖ

డిప్యూటీ డైరెక్టరుగారి కార్యాలయము, విదేశ పశువుల పారము (పోస్టు). (వయా) ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా.

రీటెండరు నోటీసు

నెం॥ 2192/ఎ/77

ప్రభుత్వ విదేశ పశువుల పారము బనగానపల్లి గల విస్తారమైన పొలములను సారవంతము చేయుటకై సుమారుగా 500 యూపిల్ల ఎర్రమట్టిని మెయిన్‌రోడ్డు దగ్గర వున్న పెద్దదిబ్బను త్రవ్వి తుంగభద్ర కాల్వ దిగువ భాగములో గల చేనులకు తోలి యూపిల్ల కట్టుబడుగాను తేది 10 1_78 సాయంకాలం 3 గంటల లోపల సీలు వేసిన టెండర్లు కోరడమైనది.

మరా: కావలసిన యితర సమాచారములు షెడ్యూలులో వలె టెండర్ల పారము కొరకు రు. 5.20 (అను రూపాయలు ఐదువందల పైసలు) వ్యయముగా గాని మనియార్డరుద్వారా గాని చెల్లించి డిప్యూటీ డైరెక్టరు విదేశ పశువుల పారము ప్రభుత్వ పశువుల పారము (పోస్టు) కర్నూలుజిల్లా గారి నుండి పొందవచ్చును. టెండరు పారములు ఉపరిని మరియొకరికి బదిలీ చేయబడు టకు వీలుపడదు.

డా॥ పి. సంబయ్య,
డిప్యూటీ డైరెక్టరు,
విదేశ పశువుల పారము,
బనవాసి

DIPR 1179/77

నోటిఫికేషన్

అదిలాబాద్ నుండి అనిసాబాద్ వెళ్ళుతుండగా ఆర్. టి. సి. బస్‌లో డ్రైవరు సీటు పక్కన ఉంచిన నల్ల కవరు హాండ్ బ్యాగు పోయింది. దానిలో ఒక స్లాకు, పార్టీ దొనేషన్సు సంబంధించినది ఉ. 100 లు విశాలాంధ్ర కరస్పాండెంటు కాస్తు, ముఖ్యమైన పేపర్లు ఉన్నవి. దొరికిన వారు క్రింది చిరునామాకు తెలియజేయ ప్రార్థన.

పి నరసయ్య
కార్యదర్శి అదిలాబాద్ జిల్లా కిసాన్ సభ.
అదిలాబాద్

గ్రామాభివృద్ధి అధికారుల శిక్షణ కేంద్రం, బాపట్ల

టెండరు నోటీసు

20_1_78వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు 15 (పదిహేను) టన్నులు గాని అంతకు తక్కువగా మంచి పరిణతికాను గోణి మిత్రము సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకము చేసిన వారిచే తీసుకొనబడును.

టెండరు పారము ఇతర వివరములకు రు. 2_00 (అక్షరాల రెండు రూపాయలు) మాత్రము చెల్లించి ఈ క్రింది కార్యాలయము నుండి పొందవచ్చును.

(సి సి పాలు
గ్రామాభివృద్ధి అధికారుల శిక్షణ కేంద్రం
బాపట్ల 522101.

DIPR 1194/77

రేడియో

బుధవారం డిసెంబరు 28
శక 1899 పుష్య 6

హైదరాబాదు - ఎ

ప్రసారము-I

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 పంచపాల గానంచేసిన భగవద్గీత, 6.55 జమ్మంజిల్లా సమాచార రేఖ, 7.30 సంగీత శిక్షణ, 7.45 చిత్రసీమ, 8.30 కె. ఎస్ ఆర్. బాలకృష్ణశాస్త్రి గానం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము-II

11.45 చిత్రసీమ: 12 05 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి గానం, 12.40 చిత్రసీమ, 1.10 హిందీ పాటలు, 2.10 చిత్రసీమ 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము-III

5.30కార్మికుల కార్యక్రమం, 8.00 మంచాల జగన్నాథరావు: లేఖ, 9.30 హరికథ, 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము-I

ఉ॥ 5.55 వందేమాతరం, 6 55 జమ్మంజిల్లా సమాచార లేఖ, 7.15 జానపద గేయాలు, 7.30 సంగీత శిక్షణ, 7.45 చిత్రతరంగిణి, 8.30 పిట్టు ప్రచార కృష్ణమూర్తిశాస్త్రి: గానం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము-II

11.30 బిస్మిల్లాఖాన్: షహనాయి 12.05 పిట్టు ప్రచార కృష్ణమూర్తి: గానం, 12.40 చిత్రతరంగిణి: 1.10 వెలుగుబాట. 2.10 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గానం, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము-III

5.30 కార్మికుల కార్యక్రమం, 8.00 యువవాణి, 8.30 లలిత సంగీతం: డి. వి. జె. లక్ష్మి, 9.30 సంగీతోత్సవం, 11.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-టెలివిజన్

28-12-77 బుధవారం

[ప్రసారాలు ప్రతిరోజు సాయంత్రం 7 గం॥ నుండి 8 గం॥ వరకు వుంటాయి. 7 గంటల 55 నిమిషాలకు, ప్రతిరోజు 5 నిమిషాల పేపు దూరదర్శన్ వార్తలు వెలువడుతాయి. ప్రతి ఆదివారం తెలుగు కథా చిత్రాల ప్రసారం వుంటుంది.]

1. నిత్యకల్యాణం - పచ్చతోరణం. కోరాడ సదసింహారావు బృందంవారిచే జానపద నృత్యం. (2) టూపార పరిక్షణ. (3) జానపద సంగీతం, (4) తంత్రబృందంవారిచే నిర్వనృత్యం.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 26

విజయవాడ సహకార మార్కెటింగ్ శాఖాధికారి వారి కార్యాలయము ఆంధ్ర ప్రాంతములోని వివిధ మార్కెట్ల నుండి సేకరించి అందచేసిన 24_12_77 వ తేదీన వ్యవసాయ ఉత్పత్తుల చోటు ధరలు (క్వింటాలు 1కి రూపాయలలో)

ధాన్యం

	(క్రొత్తవి) మచిలీ	అమ్మకాలు
విజయవాడ	120.00	100.00

బియ్యం

	(క్రొత్తవి) మహీన	అమ్మకాలు
విజయవాడ	203.00	175.00

బెల్లం

	1వ రకం,	2వ రకం
అనకాపల్లి	135.00	119.00

కొబ్బరికాయలు

[1000 కి]	కొత్తవి,	పాతవి
పాలకొల్లు	700.00	900 00

భీమసింగ్ చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల విజయం

భీమసింగ్, డిసెంబరు 26

శృంగవరపుకోట తాలూకా భీమసింగి సహకార చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభం నుండి పనిచేసిన కార్మికులను పనిలోకి తీసుకొనాలని గత నెల 10 తేదీ నుండి కార్మికులు చేస్తున్న ఆందోళన విజయం సాధించింది.

ఈ సంవత్సరం డైరెక్టర్లు మారినందున గతంలో పనిచేసిన ఎక్కువమంది కార్మికులను పనిలోకి తీసుకోకుండా డైరెక్టర్ల అనుయాయులను పనిలోకి తీసుకోవడం జరిగింది.

ఈ విషయంపై కార్మికులు ఆందోళన జరపగా ఈ నెల 22 నుండి పాతవారిని కూడా పనుల్లోకి తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించింది. చెరకు అన్‌లోడింగ్ వద్ద 65 మంది కార్మికులను తీసుకొనుటకు కూడా యాజమాన్యం అంగీకరించింది.

ఫ్యాక్టరీ యానికల దగ్గర తమకు అన్యాయం జరుగుచున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మదాసులో పట్టాలు తప్పిన పిల్లల రైలు

మద్రాసు, డిసెంబరు 26

ఇక్కడి అలందూరక్ నగర జాతీయ ప్రదర్శనలో నిన్న పిల్లలరైలులో ఒక బోగీ పట్టాలు తప్పడం వల్ల నలుగురు పిల్లలు, ఒక స్త్రీతో సహా ఎనిమిది మంది గాయపడ్డారు. యిందులో ముగ్గురిని అస్పత్రిలో చేర్చారు.

తమిళనాడు పరిశ్రమ యంత్రాభివృద్ధికార్పొరేషన్ నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను ఈ వారం మొదట్లో గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారీ ప్రారంభోత్సవం చేశారు.

సభలు-సమావేశాలు

కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి మహాసభ జనవరి ఒకటో తేదీన ఉదయం 9 గంటలకు కావలిలో జరుగుతుంది.

వార్తా పత్రికల్లో నిరసన సమ్మెకు సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 26

వేతన సంఘాల నుండి ఐ. ఇ. ఎస్. ఎస్; ఐ. ఎల్. ఎస్. ఎ. ప్రతినిధుల తన సంహరణకు నిరసనగా జనవరి 10 ప్రాంతములో వార్తాపత్రిక పరిశ్రమలో ఒకరోజు నిరసన సమ్మెకు పిలుపివ్వాలని ఢిల్లీ స్టేట్ న్యూస్‌పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వార్తా పత్రికల ఉద్యోగుల సంఘాలను, ప్రత్యేకించి అఖిలభారత న్యూస్‌పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఈ నిరసన సమ్మె పరిశీలంగా యజమానుల ప్రతినిధులు తిరిగి వేతన సంహారం లోకి రాకపోతే, నిరవధిక సమ్మెకు పిలుపు ఇవ్వాలని ఢిల్లీ సంఘం సూచించింది.

వేతన సంహారము బహిష్కరిస్తున్నట్లు యజమానుల ప్రతినిధులు ప్రకటించి రెండు వారాలు గడిచినా కేంద్ర ప్రభుత్వం మౌనం వహించి వుండటాన్ని ఆ సంఘం అండించింది.

రానున్న కొంత కాలంలో వేతన సంహారం పని పూర్తి కాకుండగా, యజమానులు ఈ నిర్ణయం తీసుకోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదనీ, వారి నిర్ణయం తీసుకోవడానికి పట్టుపట్టిగల కొన్ని వర్గాల ప్రోత్సాహం వుందని అనుమానించాల్సి వస్తున్నదని పేర్కొన్నది.

వేతనసంహారాన్ని సమ్ము చేస్తే వార్తా పత్రికల ఉద్యోగులు తమ హక్కుల రక్షణకు పోరాటానికి ఉద్యమిస్తారని యజమానులను, ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తద్వారా ఎప్పుడే అశాంతికి పూర్తి బాధ్యత యజమానులపైనే వుంటుందని స్పష్టీకరించింది.

మట్కా జూదాన్ని అరికట్ట ప్రయత్నిస్తున్న నిజామాబాద్ పోలీసు సూపరింటెండెంట్ బదిలీ?

(విశాలాంధ్ర విలేకరి)

నిజామాబాద్, డిసెంబర్ 26

నిజామాబాద్ పట్టణంలో పెద్ద ఎత్తున జరుగుతున్న మట్కా జూదాన్ని నిర్మూలించేందుకు పోలీసు సూపరింటెండెంట్ స్వయంగా చర్యలు తీసుకున్నారు. పరిణామంగా మట్కా జూదం కొంత వెనుకబడ్డింది.

మట్కా జూదం నిర్మూలన వల్ల నష్టపోయే కొందరు స్థానిక నాయకులు ప్రస్తుతం పోలీసు సూపరింటెండెంట్‌ను బదిలీ చేయించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలను అరికట్టి, చట్టాన్ని అచ్చంగా అమలు చేయడానికి ప్రయత్నించి చేయలాంటి అధికారిని స్థానిక నాయకుల పట్టుదలకైనా బదిలీ చేయాలన్న ప్రతిపాదనవున్నట్లు తెలుస్తున్నది యిదియుపుడు ప్రజలకు అత్యంత ఆందోళన కల్గిస్తున్నది.

అచ్చంగా వుంటే, చిత్తశుద్ధి కల్గిన యిలాంటి అధికారులకు ప్రజల పట్టిలు ఎప్పుడూ వుంటుంది.

మట్కాజూదాన్ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్న పోలీస్ సూపరింటెండెంట్‌ను బదిలీ చేయరాదని ప్రజలాభాన్ని కోరుతూ నిజామాబాద్ జిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ పేమూరి బాలయ్య ఒక ప్రకటన చేశారు.

చెన్నై, డిసెంబరు 26

15 మంది పర్యటకుల కూటాన్ అరికాక ప్రతినిధి బర్గం రెండురోజుల పర్యటన నిమిత్తం బెంగుళూరు నుండి పేడిక్కడికి వచ్చారు.

పురపాలక సంఘ కార్యాలయము, మండపేట

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 5063/ఎ1/77 తేది 23_12_77

మండపేట పురపాలక సంఘమునకు సంబంధించిన ఈ దిగువ పనులకొరకు పబ్లిక్ ఏమలు చేయబడుగాను టెండర్లు వి. 11_1_1978 వ తేదీ బుధవారం సాయంత్రం 4.00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజున సాయంత్రం 4.30 గంటలకు కమిషనరు మరియు ప్రత్యేకాధికారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని అప్పటికి హాజరులోవున్న టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు వాటి జరీదు వి. 9_1_1978 వ తేదీ సోమవారం సాయంత్రం 4.00 గంటలలోగా చెల్లించి టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. ధరావత్తు సొమ్ము కూడ అదేరోజు అనగా 9_1_1978 వ తేదీ సోమవారం లోగా మున్సిపల్ ట్రెజరీలో జమగుగా చెల్లించి తగు రశీదుపొంది రశీదును టెండర్ల తోటాలు ఇతరత్రవలెను.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని వివరము	టెండరు ఫారము జరీదు రూ.	ధరావత్తు రూ.	కాలపరిమితి	పని పూర్తి చేయవలసిన తేదీ
1.	నూర్యారావుపేటలో కపిలేశ్వరపురం రోడ్డు నుండి రైనుమిల్లు రోడ్డు వరకు కలుపుచున్న పాడై పోయిన రోడ్డుకు నిర్వహణ	12,000/-	600/-	5.20	31.3.178
2.	14 వ వార్డులో అలమూరు రోడ్డు నుండి పొంగుల వరకు వాటర్ వర్కులు హెడ్ వర్కుకు వెళ్ళే పాడై పోయిన రోడ్డుకు నిర్వహణ	12,000/-	600/-	5.20	31.3.78

(సం) తె. లక్ష్మీకాంతం
కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు
మండపేట మునిసిపాలిటీ

మండపేట.
23_12_77.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

రహదారులు, భవనముల శాఖ

రేవుల పాట — వేలము నోటీసు

భీమవరం రహదారులు-భవనముల శాఖ డివిజనులో నున్న ఈ దిగువ షెడ్యూలులో పేర్కొన బడిన రేవులకద్ద సుంకములు వసూలు చేసుకొను హక్కును వి 1_4_1978 నుండి 31_3_1979వ అంతమగు ఒక సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలులో సూచించబడిన తేదీన వేలము చేయబడును. సదరు రేవుల తాలూకు వివరాలు, ఎలాగు చేసుకొనవలసిన సుంకములు రేట్లు, తదితరాలు మరియు అన్ని వివరములు కార్యాలయము పనిచేయు దినములలో ఉదయం 10_30 గంటలనుండి సాయంత్రం 5 గంటల లోపల భీమవరం రహదారులు, భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి కార్యాలయమునుండి పొందవచ్చును. పాట కాలమందు కట్టవలసిన ధరావత్తు సొమ్ము, మోటరు సర్టిఫికెటు, ఎగ్రిమెంటు వివరములు, ఈ దిగువ షెడ్యూలులో పొందుపరచబడ వైనది. మోటరు సర్టిఫికెటు 1977_78 సంవత్సరములో పొందినవై యుండవలెను.

క్రమ సంఖ్య	రేవు పేరు	మోటరు సర్టిఫికెటు సొమ్ము	వేలము చేయు తేది	కనీస వేలపాట మొత్తము	ప్రస్తుత సుంకపు రేట్లు	వేలము చేయు స్థలము	వేలము చేయు అధికారి
		రు.		రు.	రు.		
1.	మాధవాయపాలెం	2,00,000	16_1_78	20,110	2,01,100	సహాయ రహదారుల భవనముల డివిజనల్ ఇంజనీరు గారి కార్యాలయం	సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ప్రతినిధి
2.	బొడ్డిపల్లి	26 000	డిటో	2 630	26,300	డిటో	డిటో
3.	కోడేరు	20 000	డిటో	2,060	20,600	డిటో	డిటో

మరా: 16_1_1978 వ తేదీ ఉదయం 11 గంటలకు పాట ప్రారంభమగును.

జి. వెం